

సర్పంచులకు మరో షాక్

- టైడ్ నిధుల నుంచి క్లాప్ మిత్రలకు వేతనాలు
- వ్యక్తమవుతున్న ఆగ్రహం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

క్లాప్ మిత్రలకు టైడ్ నిధుల నుంచి వేతనాలు చెల్లించాలని ఆదేశాలు వెలువడటంతో సర్పంచులు ఆందో ళన చెందుతున్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకుగాను క్లాప్ మిత్రలకు నెలకు రూ.6 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వలేదు. ఈ ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లాలో 484, నంద్యాల జిల్లాలో 489 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,023 మంది క్లాప్ మిత్రలు ఉన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ నుంచి వేతనాలు చెల్లించే పరి స్థితి లేకపోవడంతో పంచాయతీలకు మంజూరైన ఆర్థిక సంఘం నిధుల నుండి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవలే టైడ్ కింద రెండో విడతలో రూ.15 కోట్లకు పైగా నిధులు విడుదలవగా ఆన్ టైడ్ కింద రూ.10 కోట్లకు పైగా వచ్చాయి. ఈ క్రమంలో క్లాప్ మిత్రలకు టైడ్ నిధుల నుంచి 50 శాతం పారిశుద్ధ్య నిధులను వేతనాల కింద ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయి. తాగునీటి పనులకు సంబంధించిన మిగతా 50 శాతం నిధులతోనే అన్ని కార్యకలాపాలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, జిల్లా, స్థాయి అధికారుల ఆదేశా డివిజన్ లతో ఫాగింగ్, బ్లీచింగ్ చల్లడం, మరమ్మతులకు కొన్ని నిధులను సర్పంచులు వాడారు. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చిన నిధుల్లో కోత పెడితే భవిష్యత్తు అవసరాల మాటేమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కావాలి

వీడియోకాన్ఫరెన్స్‌లో ఉన్నతాధికారులు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇళ్ళ నిర్మాణాలు వేగవంతం చేయాలని, స్టేజ్ కన్వర్షన్ శాతం పెరగాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ జైన్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. గురువారం సచివాలయం నుండి జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి.కోటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. పిఎంఎవై గ్రామీణ పథకం కింద మంజూరు చేసిన ఇళ్లకు రిజిస్ట్రేషన్స్ త్వరగా పూర్తి చేయాలన్నారు.

భూహక్కు పత్రాలు సిద్ధం కావాలి : జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల జారీకి చెందిన పనులన్నీ పూర్తి చేసి పత్రాలు సిద్ధం చేయాలని భూపరిపాలన చీఫ్ కమిషనర్ జి.సాయిప్రసాద్ జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ఈ సందర్భంగా సిసిఎల్ఎ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రీసర్వే పూర్తయిన గ్రామాల్లో భూహక్కుదారులకు జగనన్న భూహక్కు - భూరక్ష పత్రాల సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన ముసాయిదాను తొలుత ప్రచురించాలన్నారు. ప్రచురించిన ముసాయిదాపై కలెక్టర్లు నాలుగైదు రోజుల్లో నిశితంగా పరిశీలించి, తమకు పంపాలని అన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, జెసి, అధికారులు

బిఎంసియులు వేగవంతం చేయాలి: -బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్స్ (బిఎంసియు) ఆటోమేటిక్ మిల్క్ కలెక్షన్ యూనిట్స్ నిర్మాణాలు వీలైనంత త్వరగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావాలని మార్కెటింగ్ శాఖ కమిషనర్ పిఎస్.ప్రద్యుమ్న జిల్లా కలెక్టర్లను కోరారు.

నాడు-నేడు పనులు గడువులోగా పూర్తి చేయండి: రెండో దశ మనబడి నాడు-నేడు కింద చేపట్టిన నిర్మాణపు పనుల్లో ఆలస్యం లేకుండా నిర్దేశిత గడువు లోపు పూర్తి చేసేందుకుశ్రద్ధ తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాథమిక మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంతో ప్రభుత్వం నాడు నేడు కింద నిర్మాణపు పనులు చేపట్టిందన్నారు. పనుల్లో ఆలస్యం లేకుండా వేగవంతంగా పూర్తి చేసి పాఠశాల విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. జిల్లాలకు మంజూరైన ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల భవన నిర్మాణపు లక్ష్యాలను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు.



శంకుస్థాపనలో పాల్గొన్న నాయకులు, అధికారులు

అంబేద్కర్ సేవలు మరువలేనివి...

- ఎస్సీలపై దాడులు జరిగితే సహించం
- అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్

ప్రజాశక్తి - తుగ్గలి

దళితులు, బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ సేవలు ఎన్నటికీ మరువలేనివని ఎస్సీ కమిషన్ ఛైర్మన్ విక్టర్ ప్రసాద్ తెలిపారు. గురువారం తుగ్గలి మండల పరిషత్ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ నాయకులు రమేష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎస్సీల సమస్యలను పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎస్సీ కమిషన్‌ను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఎస్సీలపై దాడులు జరిగితే సహించే ప్రసక్తే లేదన్నారు. రాజ్యాంగాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని, చట్టాలు ఎవరికీ చుట్టాలు కావని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగాన్ని నిర్మించకపోతే దళితులు ఇబ్బందులు ఎదుర్కొనే వారన్నారు. దళితులు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎదగాలన్నారు. టిడిపి ఎస్సీ సెల్ అధ్యక్షులు తిరుపాలు మాట్లాడుతూ... దళితులపై దాడులు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇలాగే కొనసాగితే గ్రామాల్లో దళితులు తీవ్ర ఇబ్బందులకు గురి కావాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని తెలిపారు. శాలివాహన ఫెడరేషన్ మాజీ ఛైర్మన్ తుగ్గలి నాగేంద్ర మాట్లాడుతూ... బడుగు, బలహీన వర్గాలకు అంబేద్కర్ చేసిన సేవలు ఎన్నటికీ మరువలేనివని తెలిపారు. పత్తికొండ ఆర్‌డిఒ మోహన్‌దాస్, జడ్‌పిటిసి పులికొండ నాయక్, మాజీ జడ్‌పిటిసి వరలక్ష్మి, గుత్తి ఎంపిడిఒ అమృతరాజ్, పత్తికొండ, తుగ్గలి తహశీల్దార్‌లు విష్ణు ప్రసాద్, రవి, తుగ్గలి సర్పంచి రామాంజనేయులు, ఎంపిటిసి రాజు, విఆర్‌ఒలు నాగేంద్ర, రహిమాన్ పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న విక్టర్ ప్రసాద్, అధికారులు, నాయకులు



విద్యార్థులను అభినందిస్తున్న యాజమాన్యం

నారాయణ విద్యార్థులు హవా

- 100 మంది విద్యార్థులకు మెడికల్ సీట్లు
- ఆ కళాశాల విద్యార్థులు అధ్యాపకులు సంబరాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు జిల్లాలోని నారాయణ విద్యాసంస్థల విద్యార్థులు మరోసారి సత్తాచాటారు. ఈ విద్యా సంస్థలకు చెందిన 100 మంది విద్యార్థులు పలు కళాశాలలో మెడికల్‌లో ఎంబిబిఎస్ సీట్లను పొందడం పట్ల ఆ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సంబరాలు జరుపుకున్నారు. గురువారం కర్నూల్ నగరంలోని స్థానిక గాయత్రి ఎస్టేట్‌లో నారాయణ జూనియర్ కళాశాల ఎదుట విద్యార్థులు అధ్యాపకులు డీజే డాన్సులు వేస్తూ సంబరాలు జరుపుకున్నారు. అనంతరం కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యాసంస్థల డీన్‌లింగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ ఏడాది కర్నూలు నారాయణ విద్యార్థులు దాదాపుగా 100 మెడికల్ సీట్లకు అడ్మిషన్లు పొందారన్నారు. ఈ సీట్లను పలు కళాశాలలో పొందడం పట్లహర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సంవత్సరం కూడా అదనంగా మరో 100 సీట్లను సాధిస్తామని పేర్కొన్నారు. ఇంతటి విజయానికి కారకులైన అధ్యాపకులను విద్యార్థులను ఆయన అభినందరించారు. ఈ

కర్నూలు ఆచరిస్తున్నదే రాష్ట్రం అనుసరిస్తున్నది

- మేయర్ బివై.రామయ్య

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరపాలక సంస్థ ఆచరిస్తున్న విధానాలు, కార్యక్రమాలనే రాష్ట్రంలో ఇతర మున్సిపల్ కార్పొరేషన్లు అనుసరిస్తున్నాయని మేయర్ బివై.రామయ్య అన్నారు. గురువారం ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న 19వ వార్డు, 26వ వార్డులో ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్‌రెడ్డితో కలిసి రూ.2.55 కోట్లతో వివిధ అభివద్ధి పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. ముందుగా 26వ వార్డు మయూరి హోమ్స్, విఠల్ నగర్‌లలో రూ.20లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం 19వ వార్డులో లక్ష్మిటౌన్ షిప్‌పార్కులో రూ.40 లక్షలతో స్కేటింగ్ గ్రౌండ్ నిర్మాణానికి, సోమిశెట్టి నగర్ మరియడాన్ దగ్గర రూ.35 లక్షలతో సిసి రోడ్లు అండ్ డ్రైనేజీ కాలువల నిర్మాణానికి, నాగిరెడ్డి రెవెన్యూ కాలనీ బాలజీ నగర్ పార్కులో రూ.30 లక్షలతో ల్యాంట్ స్కేప్ , చిల్డ్రన్స్ ప్లే ఎక్యూప్ మెంట్ నిర్మాణానికి, నాలుగవ తరగతి ఉద్యోగుల కాలనీ హనుమాన్ టెంపుల్ సమీపంలో రూ.25 లక్షలతో సిసి రోడ్లు అండ్ డ్రైనేజీ కాలువ నిర్మాణానికి, చివరిగా సాయివైభవ్ నగర్ కూడలి వద్ద అక్కడి నుంచి సుద్దవాగు వరకు రూ.1.25 కోట్లతో చేపట్టనున్న రోడ్డు వైండింగ్‌కు భూమి పూజలు చేసి శిలాఫలకాలు ఆవిష్కరించారు. అనంతరం సభ ఏర్పాటు చేసి, టిడ్కో ఇళ్ళ పట్టాలను లబ్దిదారులకు పంపిణీ చేశారు. మేయర్ మాట్లాడుతూ నగరంలో వార్డుల అభివృద్ధిలో ఎన్ని ఇబ్బందులు, ఆటంకాలు ఎదురైనా అత్యధికంగా 19వ వార్డుకే కేటాయించామని, కొన్ని సమస్యల వల్ల పనులు ఆలస్యం అవుతున్నాయన్నారు. గత మున్సిపల్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటినీ దశల వారీగా నెరవేరుస్తున్నందుకు సంతోషంగా ఉందన్నారు. త్వరలోనే వార్డులో రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి వంటి మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో కల్పిస్తామన్నారు. ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ 19వ వార్డును రోల్ మోడల్ వార్డుగా తీర్చిదిద్దుతామన్నారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రితో మాట్లాడి ప్రత్యేక నిధులు మంజూరు చేయించామని త్వరలోనే నీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. కల్లూరు 16 వార్డులలో ప్రజలు ఎలాంటి ఇబ్బంది పడకూడదనే ప్రతి ప్రధాన సమస్యను రాష్ట్ర స్థాయి మంత్రులు, అధికారుల మీద ఒత్తిడి తెస్తున్నట్లు పేర్కొన్నారు. తాను కబ్జాలు చేసినట్లు ప్రతిపక్షాలు ఆరోపణలు చేస్తున్నాయని, దమ్ముంటే ఒక్క సెంటు భూమి అయినా కబ్జా చేసినట్లు నిరుపించాలని సవాల్ విసిరారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక, కార్పొరేటర్లు లక్ష్మికాంత రెడ్డి, మిద్దె చిట్టెమ్మ, విక్రమసింహా రెడ్డి, లక్ష్మిరెడ్డి, వై.వెంకటేశ్వర్లు, మాధూరి, ఎస్ఇ శేషసాయి, డిఇఇలు రవిప్రకాష్ నాయుడు, నరేష్, ఎఇలు జనార్ధన్, కృష్ణలత, హార్టికల్చర్ ఎడి సుజాత, శానిటేషన్ ఇంస్పెక్టర్ రమేష్, ట్యాప్ ఇంస్పెక్టర్ రఫిక్, నాయకులు రంగారెడ్డి, బాలచంద్ర రెడ్డి, శివరాం, నాగరాజు, అనిల్, తిరుపాలు, రసూల్, బుద్దునాయక్, శ్రీను, లక్ష్మిపతి, బాబన్న, చిన్న, మహిళా నాయకురాళ్ళు నారాయణమ్మ, వేదవతి, చంద్రిక, సుభాషిణి తదితరులు పాల్గొన్నారు.



వంటపాత్రలు నిత్యావసరాలు పంపిణీ చేస్తున్న డాక్టర్ శంకర్‌శర్మ

అమ్మ వృద్ధుల శరణాలయానికి డాక్టర్ శంకర్‌శర్మ చేయూత

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని మద్దూర్ నగర్‌లోని అమ్మవృద్ధుల శరణాలయానికి డాక్టర్ శంకర్ శర్మ గురువారం చేయూతను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని వృద్ధుల శరణాలయానికి నిత్య అవసర సరుకులు, వంట సామాగ్రిని అందజేశామన్నారు. ప్రతి ఒక్కరు తమ తల్లిదండ్రులను చూసుకున్నట్టుగానే శరణాలయాని సందర్శించి వృద్ధులకు తోడ్పాటు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్‌శ్యామల, ఆశ్రమ నిర్వాహకులు పాల్గొన్నారు.

ఎంపిపి గదిలోకి చొచ్చుకొస్తున్న మర్రి చెట్టు వేళ్లు

ఇక్కడే దెబ్బతింటున్న పరిషత్ భవనం గోడలు
పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి-సి బెళగల్: బెళగల్‌లోని పరిషత్ భవనంలో నుండి ఓ గది నుండి ఎంపిపి బొంతల మునెప్ప పాలన అందిస్తున్నారు. ఆయన గదిలోకి ఆయన గదిపై భాగంలో పెరిగిన మర్రి చెట్టు వేళ్ళు చొచ్చుకొని వస్తున్నాయి. అదే వానాకాలంలో వేళ్ళ నుండి వర్షపు నీరు గదిలో పడుతున్నాయి. గోడలు దెబ్బతిని పోతుండటంతో గదిలో మురుగు వాసన వెదజల్లుతోంది. పరిషత్ భవనం లోపల అలంకార ప్రాయంగా ఉన్నప్పటికీ ఆరు బయట మాత్రం గోడలపై మర్రి చెట్లు అనేకం పెరిగిన కళావిహీనంగా దర్శనమిస్తోంది. ఇక్కడే అధికారులు కనీస దృష్టి సారించినట్లు లేదు. ఫలితంగా భవనం శిథిలావస్థ దశకు చేరుకొంటోంది.



జిపిఎఫ్ పెన్షన్ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :

ఉద్యోగులకు సంబంధించిన జిపిఎఫ్ , పెన్షన్ సమస్యలను పరిష్కరించాలని ఎపిఎన్‌జిఒ సంఘం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంగల్ రెడ్డి, జవహర్‌లాల్ డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం కలెక్టరేట్లో నిర్వహించిన పెన్షన్ అదాలత్ కార్యక్రమానికి వచ్చిన ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్‌ను వారు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఉద్యోగుల, పెన్షనర్ల పెండింగ్ అరియర్స్ విడుదల చేయాలని కోరారు.




ఆపద మిత్రలకు 4వ రోజూ కొనసాగిన శిక్షణ

ప్రజాశక్తి-కర్నూలు అగ్రికల్చర్

ఆపద మిత్రులు అప్రమత్తంగా ఉంచి ప్రమాదాలు, విపత్తుల నుంచి ప్రజలను కాపాడాలని జడ్‌పి సిఇఒ నాసరరెడ్డి సూచించారు. జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆపద మిత్ర వాలంటీర్లకు కొనసాగుతున్న శిక్షణలో భాగంగా 4వ రోజు శిక్షణా కార్యక్రమంలో అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు, భవనాలు కూలినప్పుడు, సునామీలు, భూకంపాలు వచ్చినప్పుడు, వచ్చిన తర్వాత తీసుకోవలసిన జాగ్రత్తలు, సాంకేతికంగా తీసుకోవలసిన పద్ధతు లను వాలంటీర్ల ప్రాక్టికల్స్ , డెమో ద్వారా అగ్ని మాపక శాఖ అధికారులతో చేసి ఆపద మిత్ర వాలంటీర్లకు అవగాహన కల్పిస్తున్నామని ఆయన తెలిపారు. సాంకేతికంగా తీసుకోవలసిన జాగ్రత్తలలో రోప్ టెక్నిక్, గ్యాస్ సిలిండర్ అంటుకున్నప్పుడు ఎలా దాన్ని ఆర్పాలి, వాటర్ టెండర్ ఉపయోగం, గ్యాస్ అండ్ ఆయిల్స్ , రెస్క్యూ మెథడ్స్, ఫిక్స్‌డ్ ఫైర్‌ఫైటింగ్ ఎక్విప్‌మెట్ మెదలైన వాటి గురించి ఫైర్ డిపార్టుమెంట్ నుండి రామాంజనేయులు స్టేషన్ ఫైర్ ఆఫీసర్, ఎమ్మిగనూరు,దినకర్ బాబు, స్టేషన్ ఫైర్ ఆఫీసర్, పత్తికొండ, గోపాల కృష్ణ, హర్ష వర్ధన్ , సి. రామాంజనేయులు శిక్షణ ఇచ్చారన్నారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాల్గొన్న అగ్నిమాపక శాఖ అధికారులు అవినాష్ జయసింహ మాట్లా డుతూ రెండు సంవత్సరాల క్రితమే ఈ ఆపద మిత్ర వాలంటీర్లకు శిక్షణ జరగవలసి ఉన్నదన్నారు. కరోన కారణం వలన వాయిదా పడి మరలా ఇప్పుడు జరపడానికి వీలుకలిగిందన్నారు. ఆపద మిత్రలుగా మీరు మీ ప్రాంతాలలో విపత్తులు జరిగినప్పుడు సంసిద్ధులై ఉండి విపత్తు నష్టాన్ని తగ్గించటానికి ప్రయత్నించాలని తెలిపారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అనుపమ డిపిఎం ట్రైనింగ్ మేనేజర్ గిద్దేష్ , డిపిఆర్‌సి.రాజా వర్ధన్,సహాయకులు పాల్గొన్నారు.



సిలెండర్ పేలితే ఎలా అదుపు చేయాలో చూపుతున్న దృశ్యం



ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇస్తున్న సర్పంచి బాలపీర, తదితరులు

కొండమీద ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి -కోడుమూరు : కోడుమూరులోని కొండరాయి కొండమీద ఆంజనేయస్వామి దేవాలయంలో కార్తీక మాస ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయధర్మకర్త కనికేనాగిరెడ్డి ఆధ్వర్యంలో భక్తులు పూజలు నిర్వహించారు. మాజీ ఎంపిపి, సిపిఎం నాయకులు, కె.నాగిరెడ్డి, దాతల సహకారంతో, ఎంతో వ్యయ ప్రయాసలకోర్చి, అద్భుతమైన దేవాలయాన్ని నిర్మించారు. ప్రశాంత వాతావరణంలో ఆలయం నిర్మించడంతో, ప్రతి రోజు భక్తులు సందర్శిస్తున్నారు. ప్రతియేటా కార్తీకమాసంలో, ప్రత్యేకంగా పూజలు, అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేస్తారు. గురువారం ఇక్కడ అన్నదానం కార్యక్రమంలోఅధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తుల సౌకర్యార్థం బోరువేసి నీటి వసతిని, నాగిరెడ్డి కల్పించారు.



గ్రామ సమస్యలను పరిష్కరించండి : సిపిఎం

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

కర్నూలు మండలం ఇ.తాండ్రపాడు గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని గ్రామ సర్పంచి బాలపీరా, మండల కార్యదర్శి హుసేనయ్య కోడుమూరు ఎమ్మెల్యే జరదొడ్డి సుధాకర్‌ను కోరారు. ఎమ్మెల్యేకు వినతి పత్రాన్ని సమర్పించారు. కర్నూలు మండలం, ఇ.తాండ్రపాడు గ్రామంలో నిధులు లేక అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉందన్నారు. అందులో గ్రామంలో స్త్రీలకు సామూహిక సెప్టిక్ మరుగుదొడ్లు, ఇందిరమ్మ కాలనీలో మురుగు కాలువలు, ఓవర్ హెడ్ వాటర్ ట్యాంకు, తెలుగు(బెస్త) కుల స్మశాన వాటికకు పోవడానికి దారి, సిసి రోడ్డు, షాదీఖాన, రజకులకు ధోభీగాట్లు నిర్మాణం వంటి అనేక సమస్యలు ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నాయన్నారు. సమస్యలను పరిష్కరించడానికి నిధులు కేటాయించాలని వారు కోరారు. ఎమ్మెల్యే స్పందిస్తూ గ్రామానికి నిధులు తప్పకుండా ఇస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మునుస్వామి, సి.మధు పాల్గొన్నారు.

పాలిటెక్నికల్ ఫెస్ట్2కె22 పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

డాక్టర్ కె వి సుబ్బారెడ్డి పాలిటెక్నిక్ కళాశాలలో ఎపి గవర్నమెంట్ వారి ఆధ్వ ర్యంలో రీజినల్ పాలిటెక్ ఫెస్ట్ 2కె22 కర్నూలు కళాశాల ఛైర్మన్ డాక్టర్ కెవి సుబ్బారెడ్డి గురువారం పోస్టర్‌ను విడుదల చేశారు. ఈనెల 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు ఫెస్ట్‌ను నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా 14 కాలేజీల నుండి 62 ప్రాజెక్ట్ మోడల్స్‌ను రిజిస్టర్ చేసుకున్నారు. దీనిలో ఫెస్ట్ కన్వీనర్ డాక్టర్ విజయకుమార్, పిన్సిపల్ కన్న కుమార్ పాల్గొన్నారు.





పిజి విద్యార్థులో డాక్టర్ నరేంద్రనాథ్‌రెడ్డి, డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి , తదితరులు

పిజి వైద్య విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల డెర్మటాలజీ పిజి వైద్య విద్యార్థులు విశాఖపట్టణంలో జరిగిన డెర్మాజోన్ చర్మవ్యాధుల కాన్ఫరెన్స్‌లో ఉత్తమ ప్రతిభతో బహుమతులు సాధించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం కర్నూలు మెడికల్ కాలేజీ, ఆసుపత్రి డెర్మటాలజీ విభాగం నుండి బహుమతులు సాధించిన పిజి వైద్య విద్యార్థుల అభినందన సభ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి. సుధాకర్, సూపరింటెండెంట్ డాక్టర్ నరేంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభాకర్‌రెడ్డి అభినందించి బహుమతులను ప్రదానం చేశారు. సూపరిన్‌టెండెంట్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో ఇంకా మరెన్నో బహుమతులు తీసుకురావాలని, కాలేజీకి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. చర్మ వ్యాధుల విభాగ అధిపతి డాక్టర్ పెంచలయ్య, డెర్మటాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్లు, పిజి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



అంగన్వాడి సెంటర్‌కు శకుస్థాపన

ప్రజాశక్తి మద్దికెర

మండల పరిధిలో బురుజుల గ్రామంలో నూతనంగా మంజూరైన అంగన్వాడి సెంటర్ ఏర్పాటుకు సిడిపిఒ సావిత్రమ్మ, గ్రామ సర్పంచ్ పద్మావతమ్మ, సిఐటియు మండల కార్యదర్శి రాముడు ల చేతుల మీదగా శంకుస్థాపన చేశారు. సిడిపిఒ మాట్లాడుతూ మండల పరిధిలో మద్దికెర-2, బురుజుల-1 అంగన్వాడి సెంటర్లు మంజూరయ్యాయని, మద్దికెరలో రెండు సెంటర్లలో పనులు జరుగుతున్నాయని, బురుజుల గ్రామంలో కూడా శరవేగంగా మూడు నెలలలో సెంటర్ పూర్తి చేసి అంగన్‌వాడి టీచర్లకు అప్పగిస్తామన్నారు. సహకరించిన గ్రామ పెద్దలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సూపర్వైజర్ విజయలక్ష్మి, అంగన్వాడి టీచర్లు మనెమ్మ, వెంకటమ్మ, ఆయాలు నరసమ్మ, చెన్నమ్మ, పంచాయతీ సెక్రెటరీ హరికృష్ణ, ఇంజనీర్ అసిస్టెంట్ శారద, మహిళా పోలీస్ రమాదేవి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పనులు చేత కాకపోతే ఇంటికి వెళ్లిపోండి

- సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ - అధికారులపై సబ్ కలెక్టర్ ఆగ్రహం


సిబ్బందితో మాట్లాడుతున్న సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్

ప్రజాశక్తి - నందవరం

పనులు చేత కాకపోతే ఇంటికి వెళ్లిపోవాలని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం మండలంలోని హాలహర్వి గ్రామంలో పర్యటించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ పాఠ్యపుస్తకాల్లోని ప్రశ్నలను అడిగి సమాధానాలను తెలుసుకున్నారు. అలాగే పాఠశాలలో జరుగుతున్న నాడు-నేడు పనులు పరిశీలించి, నాణ్యత లేకపోతే తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సచివాలయంలో రికార్డులను పరిశీలించి, ఉద్యోగులు ప్రజలకు ఏయే సేవలు అందిస్తున్నారు, కార్యాలయాలకు వచ్చే ప్రజలతో ఏ విధంగా సమాధానం ఇస్తున్నారో అడిగి తెలుసుకున్నారు. అనంతరం నందవరం తహశీల్దార్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పనులపై అధికారులకు చిత్తశుద్ధి లేదని, అధికారులు సరైన బాధ్యతల తీసుకోవడం లేదని తెలిపారు. కార్యాలయానికి వచ్చే ప్రజలతో మంచిగా మాట్లాడి, పనులు చేసే విధంగా అధికారులు తీరును మార్చుకోవాలన్నారు. మండలంలో జగనన్న కాలనీలో హౌసింగ్ నిర్మాణాల్లో వెనుకబడి ఉందని, డిసెంబర్ 18 నాటికి లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. అధికారులు, సచివాలయ ఉద్యోగులు విధులను సక్రమంగా నిర్వహించాలని, లేకపోతే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తహశీల్దార్ రఘువీరా, ఎంపిడిఒ రాణెమ్మ, ఆర్ఐ జనార్ధన్ రావు, హాలహర్వి సర్పంచి మునెమ్మ పాల్గొన్నారు.

సాంకేతిక పరిజ్ఞానం అవసరం

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి

ప్రజాశక్తి ఆదోని

ఆధునిక యుగంలో సాంకేతిక పరిజ్ఞానం విద్యార్థి దశ నుంచే అలవర్చు కోవాల్సిన అవసరం ఉందని, నూతన ఆవిష్కరణలకు విద్యార్థులు శ్రీకారం చుట్టాలని ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం కిడ్డీస్ రూట్స్ పాఠశాలలో అటల్ టింకరింగ్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి ల్యాబ్ ఎమ్మెల్యే సాయి ప్రసాద్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి, ఉప విద్యాశాఖ అధికారి సుకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతిలోనే ఉందని తెలిపారు. విద్యార్థులు మేధస్సుకు పదును పెట్టి సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన నూతన ఆవిష్కరణలను సృష్టించాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు కష్టాన్ని గుర్తించి వారు కన్న కలలను సహకారం చేయాలని చెప్పారు. ఇలాంటి టింకరింగ్ ల్యాబ్‌లను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు తయారు చేసిన వైజ్ఞానిక ప్రదర్శన ఆకట్టుకుంది. ఎంఇఒ శివరాములు, పాఠశాల డైరెక్టర్లు కేశవ నారాయణ రెడ్డి, చిన్నపరెడ్డి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, చంద్రకాంత్ రెడ్డి, ప్రయివేట్ స్కూల్స్ అసోసియేషన్ నాయకులు గోపాల్ రెడ్డి, గిరిరాజులు, హుస్సేనప్ప, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి


జగనన్న లేఅవుట్ కాలనీని పరిశీలిస్తున్న కమిషనర్

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణ శివారులోని జగనన్న లేఅవుట్ కాలనీలో ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. గురువారం లేఅవుట్ కాలనీని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వచ్చేనెలలోపు ఇచ్చిన లక్ష్యాన్ని చేరుకోవాలని తెలిపారు. ఆదోని లేఅవుట్‌లో 5,436 ఇళ్ల నిర్మాణం కోసం స్థలం కేటాయించినట్లు చెప్పారు. ఇప్పటివరకు జెఎన్ఆర్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ సహకారంతో 1400 వరకు బేస్‌మెంట్ లెవెల్ జరిగిందన్నారు. నిర్మాణానికి పరిస్థితులు అనుకూలిస్తున్నాయని, వేగవంతం చేయాలని నిర్మాణదారులకు సూచించారు. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజినీర్ ఆదినారాయణ, ఇన్‌స్పెక్టర్ శివమూర్తి ఉన్నారు.

16న చంద్రబాబు రాక

- 'బాదుడే.. బాదుడు'లో హాజరు కానున్న చంద్రబాబు - మాజీ ఎమ్మెల్యే బీవీ

ఎమ్మిగనూరు రూరల్ : ఈనెల 16న టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు పర్యటన ఖరారు అయిందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయనాగేశ్వర్ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. పాత రూట్ మ్యాప్ ప్రకారం ఎమ్మిగనూరులో పర్యటించనున్నారని తెలిపారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు, ఎన్‌టిఆర్, బాలకృష్ణ అభిమానులు తరలివచ్చి పర్యటనను విజయవంతం చేయాలని కోరారు.

పెంచిన కూలిలు, అరియర్స్ జిఒ విడుదల చేయాలి

- హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కృష్ణ
- అట్టహాసంగా సివిల్ సప్లయి హమాలీ సంఘం జిల్లా మహాసభలు



ఆలూరులో ర్యాలీ నిర్వహిస్తున్న నాయకులు


యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఆర్.కృష్ణ, బజారి

ప్రజాశక్తి-ఆలూరు

పెంచిన కూలిరేట్లు, అరియర్స్ జిఒను విడుదల చేయాలని హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణ డిమాండ్ చేశారు. గురువారం ఎపి సివిల్ సప్లయి హమాలీ సంఘం (సిఐటియు) జిల్లా 6వ మహాసభలు ఆలూరులో అట్టహాసంగా జరిగాయి. జిల్లాలోని సివిల్ సప్లయి గోడౌన్లకు చెందిన 7 స్టాక్ పోయింట్ల నుంచి హమాలీ కార్మికులు సిఐటియు ఆధ్వర్యంలో జ్యోతిబసు భవన్ నుంచి డప్పులు, బాణసంచాలతో చెక్ పోస్ట్, మెయిన్ బజార్, అంబేద్కర్ సర్కిల్ మీదుగా సివిల్ సప్లయి గోడౌన్ వరకు ర్యాలీ నిర్వహించారు. అక్కడ సిఐటియు జెండాను ఆర్.కృష్ణ ఆవిష్కరించారు. ఈ మహాసభకు జిల్లా అధ్యక్షులు రాజశేఖర్ అధ్యక్షత వహించారు. ఎపి సివిల్ సప్లయి హమాలీ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.కృష్ణ, గౌరవాధ్యక్షులు జె.నాగేశ్వరరావు, సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఈరన్న మాట్లాడారు. కొత్త కూలి రేట్లు పెంచడంలో జాప్యం చేయడంతో 9 నెలల పోరాటంతో ప్రభుత్వ అధికారులు సివిల్ సప్లయి గోడౌన్ హమాలీలకు కూలిరేట్లు పెంచారని తెలిపారు. కొత్తగా చేరిన హమాలీలకు సిపిఎఫ్ నెంబర్ ఇవ్వాలని, క్లెయిమ్‌లకు సంబంధించిన మొత్తాన్ని ఇవ్వాలని కోరారు. అద్దె గోడౌన్లు ఉన్నచోట సొంత గోడౌన్లు కట్టించాలని, మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. హమాలీ కార్మికులు ఐకమత్యంతో సమస్యలను పరిష్కరించుకోవాలని కోరారు. మహాసభలను జయప్రదం చేసేందుకు కృషి చేసిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జిల్లా నూతన కమిటీలో అధ్యక్షులు ఆర్.కృష్ణ, కార్యదర్శి బజారితో పాటు 15 మందిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కెపి.నారాయణస్వామి, మండల కార్యదర్శి షాకీర్, హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప - కరపత్రాల విడుదల

ప్రజాశక్తి - గోనెగండ్ల

వచ్చే నెలలో జరగనున్న ఎస్ఎఫ్ఐ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షులు రంగప్ప కోరారు. గురువారం గోనెగండ్లలో ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సమావేశం జిల్లా కమిటీ సభ్యులు వీరన్న ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రంగప్ప మాట్లాడారు. డిసెంబర్ 2న ఎమ్మిగనూరులో జరిగే ఎస్ఎఫ్ఐ 46వ జిల్లా మహాసభలకు విద్యార్థులు తరలిరావాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూతన విద్యా విధానాల పేరుతో పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాడు-నేడు పనులు నాణ్యతతో జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని కోరారు. విద్యారంగ సమస్యలపై భవిష్యత్ పోరాటాలకు వేదిక కానున్న జిల్లా మహాసభల్లో విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు నందికుమార్, ఉపాధ్యక్షులు, సహాయ కార్యదర్శి ఖాజా, సలీం, అశోక్, మంజునాథ్, మోహన్ పాల్గొన్నారు.

ప్రభుత్వ శాఖలో పోస్టులను భర్తీ చేయాలి

- డివైఎఫ్ఐ డివిజన్ మాజీ కార్యదర్శి లక్ష్మన్న

ఆదోని : ప్రభుత్వ శాఖలో ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డివైఎఫ్ఐ డివిజన్ మాజీ కార్యదర్శి డి.లక్ష్మన్న, పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు వీరేష్, నాగరాజు డిమాండ్ చేశారు. గురువారం డివైఎఫ్ఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పట్టణంలోని తిక్కస్వామి దర్గా ప్రాంతంలో డివైఎఫ్ఐ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఆదోనిలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తానని చెప్పి అధికారంలోకి వచ్చి ఎనిమిదేళ్లయినా హామీని నెరవేర్చలేదని విమర్శించారు. తక్షణమే ఆంధ్రకు ప్రత్యేక హోదా ఇవ్వాలని, విభజన చట్టంలో ఉన్న హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నాయకులు వినోద్, సుధా, మోహన్, రాజు, వెంకటేష్ పాల్గొన్నారు.

14 నుంచి 20 వరకు జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు

- గోడపత్రికను ఆవిష్కరించిన నాయకులు నాయకులు

ప్రజాశక్తి - కోసిగి రూరల్

ఈనెల 14 నుంచి 20 వరకు గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కోసిగి శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ ఇన్‌ఛార్జీ అధికారి ఆశాజ్యోతి తెలిపారు. గురువారం 55వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల గోడపత్రికను ఆవిష్కరించారు. ముఖ్య అతిథులుగా వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు మురళీమోహన్ రెడ్డి, కోసిగి ఎంపిపి లవకుశ ఈరన్న, సింగిల్‌విండో అధ్యక్షులు మహంతేష్ స్వాములు హాజరయి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. 15న పుస్తకాల ప్రదర్శన, 17న కవి సమ్మేళనాలు, సెమినార్లు, రచయితల సందేశాలు వంటి అనేక కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. గ్రంథాలయాలను యువత, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు, వైసిపి నాయకులు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఖాళీ అంగన్‌వాడీ పోస్టులను భర్తీ చేయాలి

- అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ

ఆదోని : పట్టణంలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ వర్కర్స్ పోస్టులను భర్తీ చేయాలని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వెంకటమ్మ డిమాండ్ చేశారు. గురువారం ఆదోని అర్బన్ సిడిపిఒ ఉమామహేశ్వరికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఆదోనిలో 2020 నుంచి అంగన్వాడీ వర్కర్ల పోస్టులు భర్తీకి నోచుకోలేదన్నారు. పట్టణంలో నాలుగు సెంటర్లు ఖాళీ ఏర్పడి రెండేళ్లు గడిచినా భర్తీకి అధికారులు చర్యలు చేపట్టలేదని తెలిపారు. ఆ ప్రాంతంలో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సేవలు అందడం లేదని చెప్పారు. జిఒ ప్రకారం వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) ప్రాజెక్టు అధ్యక్షులు పద్మ, సిఐటియు పట్టణ సీనియర్ నాయకులు మహానంద రెడ్డి, తిప్పన్న మాట్లాడారు. ఖాళీగా ఉన్న కేంద్రాల్లో సెంటర్ హెల్పర్లకు పదోన్నతి కల్పించాలని, లేదా అదే వార్డు వారికి అవకాశం ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.

మనిషి జీవితంలో కామర్స్‌కు ప్రాముఖ్యత

ఎమ్మిగనూరు : మానవ జీవితంలో వ్యాపార గణక శాస్త్రం ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుందని కామర్స్ అధ్యాపకులు విజయ్ కుమార్, వీరేషా, మనోహర్ తెలిపారు. గురువారం పట్టణంలోని రావూస్ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ వ్యాపార గణాంక శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాపార గణాంక శాస్త్రవేత్త లూకా పాసియోలి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం వారు మాట్లాడారు. కామర్స్‌పై నైపుణ్యం గలవారు ఉద్యోగం, ఉపాధి, వ్యాపార సంస్థల ఏర్పాటులో ప్రథములుగా ఉంటారని గుర్తు చేశారు. కామర్స్ సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. అనంతరం అంతర్జాతీయ వ్యాపార గణాంక శాస్త్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకొన్నారు. అధ్యాపకులు పుల్లయ్య, రాఘవేంద్ర, నరసింహుడు, గోవిందు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన మీనాక్షి నాయుడు



ప్రజాశక్తి - ఆదోని

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను మంగళగిరిలో కలిసి రాజకీయ పరిస్థితులపై చర్చించామని ఆదోని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జీ మీనాక్షి నాయుడు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. లోకేష్ పిలుపు మేరకు మర్యాదపూర్వకంగా కలిశామన్నారు. త్వరలోనే పార్టీ అధినేత చంద్రబాబును కలిసే విధంగా ఏర్పాటు చేస్తామని లోకేష్ హామీ ఇచ్చారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారన్నారు. మీనాక్షి నాయుడుకే ఎమ్మెల్యే టికెట్ ఖాయమని ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మీనారాయణ ధీమా వ్యక్తం చేశారు.

రెగ్యులర్ ఎంపిడిఒగా గౌరీ దేవి



ప్రజాశక్తి - దేవనకొండ

దేవనకొండ రెగ్యులర్ ఎంపిడిఒగా గౌరీ దేవి గురువారం బాధ్యతలు చేపట్టారు. నంద్యాల జిల్లా పగిడ్యాల మండలంలో పని చేస్తూ చిత్తూరు జిల్లాకు బదిలీపై వెళ్లిన ఆమె అక్కడ విధుల్లోకి చేరక సెలవుపై వెళ్లారు. దేవనకొండ మండలంలో రెగ్యులర్ ఎంపిడిఒగా బాధ్యతలు తీసుకున్నారు. గత కొన్ని నెలలుగా ఎంపిడిఒ కార్యాలయ సూపరింటెండెంట్ ఇన్‌ఛార్జీ ఎంపిడిఒగా విధులు నిర్వర్తించారు.

IN THE COURT OF THE PRL JUNIOR CIVIL JUDGE, HINDUPUR.
E P.No.45/2019 in O.S.No:113/2007

Between:
G Pavan ...Decree Holder
And
Alivelamma and 3 others ...J debtors

NOTICE TO THE JUDGEMENT DEBTORS

To:
1) Alivelamma w/o Late H.Muniswamy.
2) M.Prathyusha, 3) M.Prajwala 4) M.Jyosthna
2 to 4 are the daughters of Late H.Muniswamy, Near Govt. Medical College, Kurnool.

Please take notice the above matter has been posted for your appearance and you are required to appear either in person or through your advocate on 24/11/2022 at 10.30 A.M at the above court premises. failing to appear the matter will be decided in your absence by the Honourable court.

//By order of the court//

K Satyanarayana,
Advocate for the Decree Holder
Hindupur, Cell :94402-59524

సంక్షేమం, అభివృద్ధే లక్ష్యం

- రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం
- దేగలపాడు 'గడపగడపకు'లో

ప్రజాశక్తి - చిప్పగిరి

ప్రజల సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి లక్ష్యమని, ప్రతి నిరుపేద కుటుంబం ఆనందంగా ఉండాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. గురువారం మండలంలోని దేగలపాడు గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి విచ్చేసిన మంత్రి గుమ్మనూరు జయరాంకు ఎంపిపి జూటూరు హేమలత మారయ్య, వైసిపి మండల కన్వీనర్ గుమ్మనూరు నారాయణ, సర్పంచి నీలకంఠ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు పూలమాలలు, తప్పెట్లతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాల లబ్ధిని తెలియజేసి లబ్ధిదారులకు బుక్‌లెట్లు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లినిక్‌లు ఏర్పాటు చేసి గ్రామాల చెంతకే ప్రభుత్వ సేవలు తెచ్చినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి, సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తున్నారని చెప్పారు. సంక్షేమ పథకాల్లో అవినీతికి తావు లేకుండా సంక్షేమ పథకాలను పారదర్శకంగా అమలు చేస్తున్నారన్నారు. గ్రామాలకు సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు మూలస్తంభాల్లాంటి వారని తెలిపారు. ఏ సమస్య వచ్చినా వాలంటీరు ద్వారా సచివాలయ సిబ్బందికి తెలపాలని అన్నారు. ఈ వ్యవస్థలు ప్రజలతో సత్సంబంధాలు కలిగి బాగా పనిచేస్తున్నారనే మాట ప్రజల్లో కలగాలని తెలిపారు. వైసిపి ఆలూరు ఇన్‌ఛార్జీ నారాయణ స్వామి, దేవరగట్టు ఆలయ ఛైర్మన్ గుమ్మనూరు శ్రీనివాసులు, వైసిపి నాయకులు లాలూ స్వామి, ధనుంజయ, లింగన్న, ఆలూరు కన్వీనర్ వీరేష్, పంచాయతీ కార్యదర్శి నరసింహులు, ఎస్ఐ మల్లికార్జున పాల్గొన్నారు.


దేగలపాడులో సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి గుమ్మనూరు జయరాం

రథోత్సవంలో పాల్గొన్న మంత్రి : దేగలపాడు గ్రామంలో జరిగిన కడ్లే గౌరమ్మ రథోత్సవంలో మంత్రి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథోత్సవానికి గ్రామస్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మహారాజ శ్రీ డోన్ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో

K.విద్యాసాగర్ ... అర్జీదారు
-Vs-
బజార్ కార్తీక్ వగైరా ... రెస్పాండెంట్లు

జనరల్ నోటీస్

కర్నూలు జిల్లా డోన్ తాలుకా, బేతంచెర్ల గ్రామ ప్రజలకు తెలియజేయడమేమనగా పై నంబరు I.P లో అర్జీదారు అయన K. విద్యాసాగర్ తండ్రి K. రామాంజినేయులు కూలీ గ్రామ పంచాయిత్ లైన్ బేతంచెర్ల గ్రామం డోన్ తాలుకా, కర్నూలు జిల్లా అను నతడు తనను దివాళ దారుగా తార్మానించమని కోరుతూ పై కోర్టులో దివాళ అర్జీ దాఖలు చేసినాడు. ఇందులో ఎవరికైన అక్షేపణలు వున్న యెడల 14-11-2022 వ తేది ఉదయం 10.30 గం.లకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున విచారించి తీర్మానింపబడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

తేది : 14-11-2022

గోరంట్ల రామాంజనేయులు
అర్జీదారు పరం న్యాయవాది
కర్నూలు.

మద్యపాన నిషేధం ఏమైంది

- టిడిపి రాష్ట్ర మహిళా నాయకులు కృష్ణమ్మ



ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికల సందర్భంగా మద్యపాన నిషేధం చేస్తామన్న హామీ ఏమైందని టిడిపి రాష్ట్ర మహిళా నాయకులు గుడిసె కృష్ణమ్మ ప్రశ్నించారు. గురువారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మద్యం కుంభకోణంలో వైసిపి ఎంపీ విజయసాయిరెడ్డి పాత్ర బయటపడిందని విమర్శించారు. ప్రధాని పర్యటన ఏర్పాట్లు చూస్తున్న విజయసాయి రేపు మోడీకి శరత్ చంద్రారెడ్డి అరెస్టుపై ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. ఓదార్పు యాత్రలో మహిళలకు జగన్‌మోహన్ రెడ్డి మద్యపాన నిషేధం అంచెలంచెలుగా నిషేధిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీ విస్మరించారని విమర్శించారు. అంచెలంచెలుగా మద్యం బార్లు, షాపులు పెంచుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో మద్యం మాఫియా పెంచారనటానికి సాక్ష్యమే శరత్ చంద్రారెడ్డి అరెస్ట్ అని దుయ్యబట్టారు. విజయసాయిరెడ్డి నేతృత్వంలో తయారయ్యే కల్తీ మద్యం తాగి ఎందరో ప్రాణాలు కోల్పోయారన్నారు. మద్యం కుంభకోణంతో పాటు అంబులెన్స్‌ల కుంభకోణంలోనూ విజయసాయిరెడ్డే ఉన్నారని, సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

జిఒ 21ని రద్దు చేయాలి

- తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆటో కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - దేవనకొండ

ఆటోలు, మోటార్ వాహనాలపై భారీగా జరిమానాలు పెంచుతూ, ఆటో రంగ రవాణా కార్మికులపై శాపంగా మారిన జిఒ 21ని రద్దు చేయాలని ఎఐటియుసి మండల గౌరవాధ్యక్షులు ఎం.నరసరావు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు పి.రాజన్న, వై.రంగయ్య డిమాండ్ చేశారు. గురువారం ఎపి ఆటో డ్రైవర్స్ అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఆటో కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఎఐఎస్ఎఫ్ మండల అధ్యక్షులు వై.మధు బాబు అధ్యక్షత వహించారు. ఎఐటియుసి, ఆటో యూనియన్ మండల నాయకులు విజయ్ కుమార్, ఉస్మాన్, శ్రీరంగడు, ఆటో శంకర్, నరేష్, బాలాజీ, పాల రవి పాల్గొన్నారు.

జాగ్రత్త చర్యలు లేకుండా బాణసంచా అమ్మకాలు

- ప్రమాదం జరిగితే భారీ మూల్యం
- చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు
- అమ్మకాల్లో నిలువు దోపిడీ

ప్రజాశక్తి - హోళగుంద

అధికారుల అనుమతి లేకుండా బాణసంచా అమ్మకాలు జరపరాదని నిబంధన ఉన్నా హోళగుందలోని షాపుల్లో అమ్మకాలు సాగిస్తున్నారు. ఇరుకైన షాపుల్లో బాణసంచా నిల్వ ఉంచి అమ్మకాలు నిర్వహిస్తున్నారు. ఏదైనా అనుకోని ప్రమాదాలు జరిగితే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది.

చూసీచూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు

డివిజన్‌లోని గ్రామాల్లో గౌరమ్మ పండగను ఘనంగా జరుపుకుంటున్నారు. ఈ పండగ రోజు గౌరమ్మకు పూల కడ్డీలతో హారతిస్తారు. పిల్లలు, యువకులు పెద్ద ఎత్తున బాణసంచా కాల్చుతారు. ఈ రెండురోజులు గ్రామాల్లో రూ.వేలల్లో వ్యాపారాలు జరుగుతాయి. ఈ పండగ సందర్భంగా బాణసంచా అమ్మకాలకు వ్యాపారులు ముందస్తు అనుమతులు తీసుకోవాలి. లైసెన్స్ ఉన్న వ్యాపారులు మాత్రమే అమ్మకాలు నిర్వహించాలి. ఈ తతంగం ఉన్నా ఎలాంటి అనుమతులూ లేకుండా వ్యాపారులు జోరుగా అమ్మకాలు నిర్వహిస్తున్నారు. వ్యాపారులు బహిరంగంగా అమ్మకాలు నిర్వహిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారు.

ప్రమాదం జరిగితే భారీ మూల్యం

అధికారుల అనుమతితో వ్యాపారులు బహిరంగ ప్రదేశాల్లో అమ్మకాలు నిర్వహించే చోట నీటిని అందుబాటులో ఉంచుకోవాలి. అగ్నిమాపక సిబ్బంది ఉండాలి. ఇలా ఉంటే ఏదైనా ప్రమాదం జరిగినా నివారించుకునేందుకు అవకాశం ఉంటుంది. ప్రస్తుతం నిర్వహిస్తున్న వ్యాపారం వల్ల ఏదైనా ప్రమాదం జరిగితే భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది.


బాణసంచా అమ్మకాలు చేపడుతున్న వ్యాపారులు

అమ్మకాల్లో నిలువు దోపిడీ

బాణసంచాపై ఎలాంటి ఎంఆర్‌పి ధరలు లేకపోవడంతో వ్యాపారులు నిలువ దోపిడీకి పాల్పడుతున్నారు. ఒక్కో బాక్సుపై 70 శాతం అదనంగా ప్రజల సొమ్మును దోచుకుంటున్నారు. ఈ రెండు రోజుల్లో వ్యాపారులు ప్రజల నుంచి రూ.లక్షలాది దోచుకుంటున్నారు.

అనుమతులు లేకుండా అమ్మితే చర్యలు

- ఎస్ఐ అబ్దుల్ జహీర్

ప్రజాశక్తి ఫోన్ ద్వారా వివరణ కోరగా... వ్యాపారులు అనుమతులు లేకుండా బాణసంచా అమ్మితే చర్యలు తీసుకుంటాం. హోళగుందలో వ్యాపారుల దుకాణాలపై దాడులు నిర్వహిస్తాం. అమ్మకాలకు ఎవరూ అనుమతులు తీసుకోలేదు. పోలీసులు ఎలాంటి తీసుకోకపోవడంతో వ్యాపారాలు యథావిధిగా సాగాయి.


బీరువాలో చెల్లాచెదురైన సామగ్రి

మరోసారి రెచ్చిపోయిన దొంగలు

ప్రజాశక్తి - ఆదోని

ఆదోని పట్టణంలోని దొంగలు మరోసారి రెచ్చిపోయారు. గురువారం పట్టణంలోని పాత కిడ్డీస్ పాఠశాల వద్ద అబ్దుల్లా అనే వ్యాపారి ఇంట్లో భారీ చోరీ జరిగిందని పోలీసులు తెలిపారు. పని నిమిత్తం బెంగళూరుకు వెళ్లిన బాధితుల కుటుంబ సభ్యులు తిరిగి వచ్చేలోపు ఇల్లు గుల్లయిందని వాపోయారు. ఘటనా స్థలానికి వెళ్లి త్రీ టౌన్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బీరువాలో 17 తులాల బంగారం, 77 తులాల వెండి, రూ.80 వేల నగదు దోచుకెళ్లారని తెలిపారు. స్లమ్ము, రిచ్ అని తేడా చూడకుండా దొంగలు తాళం వేసిన ఇంటిని కొల్లగొడుతున్నారు. రాత్రి వేళలో శివారు ప్రాంతాల్లో పోలీసులు గస్తీ నిర్వహించడం లేదని పట్టణవాసులు చెబుతున్నారు. టూ టౌన్ పరిధిలో మహాత్మ గాంధీ నగర్‌లో గుడిసెను కూడా వదలకుండా ఐదు ఇళ్లల్లో దొంగలు దోచుకెళ్లారు. ఆ ఘటన మరువక ముందే త్రీ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో రాఘవేంద్ర నగర్‌లో రిచ్ ఏరియాలో దొంగతనం జరగడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. దొంగతనానికి పాల్పడిన వారి ఆచూకీ కోసం ప్రత్యేకంగా నిఘా ఉంచామని త్రీటౌన్ సిఐ చంద్రబాబు తెలిపారు. చోరీకి గురైన వస్తువులను రికవరీ చేయాలని బాధితులు కోరుతున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యమని వైసిపి జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్యే వై.బాలనాగిరెడ్డి, వైసిపి రాష్ట్ర నాయకులు వై.సీతారామిరెడ్డి తెలిపారు. గురువారం మండలంలోని వగరూరు గ్రామంలో 'గడపగడపకు మన ప్రభుత్వం' నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం నుంచి మంజూరైన పథకాలను వారు చదివి వినిపించారు. ఈ సందర్భంగా పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి, గ్రామంలో రూ.40 లక్షలతో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే ధ్యేయంగా పని చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. 'గడపగడపకు మన ప్రభుత్వం'లో వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని సమస్యను రాంపురం రెడ్డి సోదరుల దృష్టికి తీసుకు రాగా వెంటనే ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎస్ఐ వేణు గోపాల్ రాజ్, వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, జడ్‌పిటిసి మజ్జిగ గోవిందమ్మ, నాయకులు పెట్రోలు బంక్ శీను, రోగప్ప, సర్పంచి లింగారెడ్డి, ఎంపిటిసి చిన్నన్న, నాయకులు కాంతా రెడ్డి, వీరారెడ్డి పాల్గొన్నారు.


సంక్షేమ పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే

డప్పుల దరువుతో రాష్ట్ర మహాసభలను జయప్రదం చేద్దాం : కెవిపిఎస్

ఎమ్మిగనూరు : వేలాది డప్పుల దరువులతో ఈనెల 28, 29న కర్నూలులో జరిగే కెవిపిఎస్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఎస్.దేవసహాయం, వ్యకాస జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.తిమ్మన్న కోరారు. గురువారం ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘాల సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వారు హాజరై మాట్లాడారు. ఈనెల 28, 29, జరిగే రాష్ట్ర మహాసభలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. డప్పు కళాకారుల సంఘం మండల కమిటీ అధ్యక్షులుగా లోకేష్, కార్యదర్శిగా దేవేంద్రప్పను ఎన్నుకున్నారు. మరో 11 మందితో కమిటీని ఎన్నుకున్నారు.

కులుమాల విఆర్ఎ బజారి మృతి

గోనెగండ్ల : మండలంలోని కులుమాల గ్రామానికి చెందిన గ్రామ రెవెన్యూ సహాయకులు తలారి బజారి అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతి చెందారు. విషయం తెలిసిన వెంటనే తహశీల్దార్ వేణుగోపాల్, ఆర్ఐ సునీల్, సుబ్బారెడ్డి కులుమాల గ్రామానికి చేరుకుని మృతదేహాన్ని సందర్శించారు. ప్రభుత్వం తరఫున తక్షణ ఆర్థిక సహాయంగా రూ.25 వేలు, మండల గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం తరఫున రూ.5 వేలు కుటుంబసభ్యులకు అందజేశారు. నాయకులు రంగన్న, రామాంజనేయులు, విఆర్ఎలు నబిసాహెబ్, మోహన్, రంగన్న, మునిస్వామి, బడేసాబ్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు 'నారాయణ' విద్యార్థిని

ప్రజాశక్తి - కోసిగి రూరల్

రాష్ట్రస్థాయి సీనియర్ ఖోఖో పోటీలకు కోసిగి నారాయణ జూనియర్ కళాశాల విద్యార్థిని భాగ్యమ్మ ఎంపికైనట్లు కరస్పాండెంట్ హుస్సేనయ్య, డైరెక్టర్ చౌడయ్య, ప్రిన్సిపల్ వలీ తెలిపారు. గురువారం వారు విద్యార్థినిని అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. మారుమూల ప్రాంతమైన కోసిగి నుంచి రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు తమ కళాశాల విద్యార్థిని ఎంపిక కావడం అభినందనీయమని తెలిపారు. అక్టోబర్‌లో కర్నూలులో జరిగిన ఖోఖో ఎంపికలో నారాయణ జూనియర్ కళాశాల ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థిని భాగ్యమ్మ ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఎంపికయినట్లు చెప్పారు. ఈనెల 11 నుంచి 13 వరకు ప్రకాశం జిల్లా ఈదరలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నట్లు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థి భాగ్యమ్మను వైస్ ప్రిన్సిపల్ బాలాజీ, పీడీ బాలకృష్ణ, అధ్యాపకులు కాడయ్య, ఇస్మాయిల్ అభినందించారు.

జనరల్ నోటీసు టు పబ్లిక్

'ఇందుమూలముగా యావ్మందికి తెలియజేయడమేమనగా నా క్లయింట్ నాగలికర్ బసవరాజు S/o. నాగలికర్ రామలింగప్ప, ఇతని తరపున తెలియజేయడం ఏమనగా గ్రామ నివాసి అయిన నా క్లయింట్ 23.03.2020 న తన సొంత అన్న అయిన నాగలిక సోమన్న ద్వారా డాక్యుమెంట్ నెంబర్ 5952/2009, సర్వేనెంబర్ 213A లో విస్తీర్ణం 6.10 సెంట్లు, సర్వే నెంబర్ : 411A. విస్తీర్ణం 2.82 సెంట్లు మొత్తము 8.92 సెంట్లు మరియు 1.00 ఎకర వరిమడు, డాక్యుమెంట్ నెంబర్ 2120/1995, సర్వే నెంబర్ :99B/3A, విస్తీర్ణం Ac.0.67 సెంట్లు సర్వే నెంబర్ : 99B/3A, విస్తీర్ణం Ac.0.33 సెంట్లు, డాక్యుమెంట్ నెంబర్ 3424/2005, మొత్తము విస్తీర్ణం Ac. 1.00 ఏకర అగ్రిమెంటు ద్వారా కొనుకోలు చేసినారు.

తెలియజేయడం ఏమనగా పై ఆస్తికి సంబంధించి నా అన్న అయిన నాగలికర్ సోమన్న గారి ద్వారా నా క్లయింట్ అయిన నాగలికర్ బసవరాజు S/o. నాగలికర్ రామలింగప్ప అగ్రిమెంటు ద్వారా తేదీ: 23-03-2020 న సంపూర్ణం పైకము చెల్లించి ఒరిజినల్ డాక్యుమెంట్ తో సహా నా క్లైయింట్ స్వాధీనంలో ఉన్నవి. కనుక, ఎవరైనా వ్యక్తులు చెడు ఆలోచనతో పై ఆస్తులు కొన్నడానికి ప్రయత్నం చేసిన చట్ట ప్రకారం చెల్లదని తెలియజేయుచున్నాము. పై ఆస్తి విషయములో ఎవరైనా తకరార్లు చేసినచో వారి పై సివిల్ మరియు క్రిమినల్ దావాలు వేయబడును అలాగే సబ్-రిజిస్ట్రర్ కార్యాలయము వారికి నా క్లయింట్ ద్వారా తెలియజేయడం ఏమనగా ఒరిజినల్ పత్రాలు లేనిదే ఎలాంటి రిజిస్ట్రేషన్ చేయకూడదని ఈ యొక్క పేపర్ : publication ద్వారా తెలియజేయడం జరిగినది. ఇందుకు విరుద్ధముగా లావాదేవిలు జరిగిన యెడల నా క్లయింట్ ద్వారా చట్ట పరమైన సివిల్, క్రిమినల్ చర్యలు తీసుకొనబడును.

షెడ్యూలు :

కర్నూలు జిల్లా, ఆదోని మండలము సంతకుద్దూరు గ్రామ పంచాయతీ కి చేరిన సంతకుద్దూరు సర్కారు వుండి
1. సర్వేనెంబర్ 213A లో విస్తీర్ణం 6.10 సెంట్లు,
2. సర్వే నెంబర్ 411A, విస్తీర్ణం 2.82 సెంట్లు
మొత్తము 8.92 సెంట్లు
మరియు 1.00 ఏకర డాక్యుమెంట్ నెంబర్ 2120/1995.
సర్వే నెంబర్ : 99B/3A, విస్తీర్ణం Ac.0.67 సెంట్లు /
సర్వే నెంబర్ : 99B/3A, విస్తీర్ణం Ac.0.33 సెంట్లు,
డాక్యుమెంట్ నెంబర్ 3424/2005, మొత్తము విస్తీర్ణం 1,00 ఎకరము

M.V. **లోకేష్ కుమార్,** BA.BL
అడ్వొకేట్, ఆదోని
మొబైల్: 9440503289





మహాసభ కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

26, 27న ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభ

- జయప్రదం చేయాలని కోరుతూ మహాసభ కరపత్రాలు విడుదల

ప్రజాశక్తి - నంద్యాల

బనగానపల్లె పట్టణంలో ఈ నెల 26, 27వ తేదీలలో ఎస్‌ఎఫ్‌ఐ నంద్యాల జిల్లా 3వ మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ గురువారం మహాసభల కరపత్రాన్ని నంద్యాలలోని భగత్ సింగ్ గ్రంథాలయం వద్ద మాజీ నాయకులు శంకరయ్య, మాదాల శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్‌ఎఫ్‌ఐ మాజీ నాయకులు శంకరయ్య, మాదాల శ్రీనివాస్, ప్రస్తుత జిల్లా కార్యదర్శి నిరంజన్‌లు మాట్లాడారు. ఎస్‌ఎఫ్‌ఐ దేశంలోనే అగ్రగామి విద్యార్థి సంఘం అని, విద్యార్థుల సమస్యలను పరిష్కరిస్తూ, విద్యాభివృద్ధికి కృషి చేస్తూ, చదువు, పోరాడు అనే నినాదంతో స్వాతంత్రం, ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలతో పని చేస్తున్నదని అన్నారు. బనగానపల్లెలో జరిగే మహాసభలో జిల్లా, రాష్ట్రంలోని విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, గతంలో చేసిన కార్యక్రమాలు సమీక్షించి భవిష్యత్తు ప్రణాళిక రూపొందించనున్నట్లు చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన విద్యా విధానం ద్వారా విద్య మరింత వ్యాపారీకరణ అవుతుందని, భవిష్యత్తులో పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారిపోతుందన్నారు. దేశంలో నిరుద్యోగ సమస్య ఎక్కువవుతుందని తెలిపారు. వెంటనే ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం విధానాలు చెప్పుకోవడానికి గొప్పలుగా ఉన్నాయి కానీ క్షేత్రస్థాయిలో నీరుగారి పోతున్న పరిస్థితి ఉందన్నారు. పాఠశాలలు తెరిచి వంద రోజులు దాటినా విద్యార్థులకు పూర్తిస్థాయిలో పాఠ్య పుస్తకాలు, బూట్లు అందలేదన్నారు. జీవో 77ను తీసుకొచ్చి పేద విద్యార్థులకు ఉన్నత చదువులు చదువుకునే అవకాశాన్ని నిర్వీర్యం చేశారని విమర్శించారు. సంక్షేమ హాస్టల్లో విద్యార్థుల పరిస్థితి అధ్వానంగా మారిందన్నారు. 2018లో అమలు చేసిన మెస్ కాస్మెటిక్ చార్జీలే నేటికీ ఇవ్వడం ద్వారా విద్యార్థులకు నాణ్యమైన పౌష్టిక ఆహారం అందడం లేదన్నారు. కాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని, నంద్యాల జిల్లాలో విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా మహాసభల జయప్రదానికి విద్యాధికులు అందరూ తమ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు.

'పత్తి'ని ట్రాక్టర్లతో దున్నివేత

- వందలాది ఎకరాల్లో తొలగిస్తున్న వైనం..
- లక్షల్లో నష్టపోయిన రైతులు
- నకిలీ విత్తనాలతో పూత, కాయ లేకపోవడమే కారణం



పత్తి పంటను ట్రాక్టర్లతో దున్నేస్తున్న రైతు

ప్రజాశక్తి - రుద్రవరం

నకిలీ పత్తి విత్తనాలతో పూత, కాయ లేకుండా ఏపుగా పెరిగిన పత్తి పంటలను రైతులు ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు. ప్రకృతి వైపరీత్యాలతో తీవ్రంగా నష్టపోతున్న రైతులను మరోవైపు నకిలీ విత్తనాలు నట్టేట ముంచుతున్నాయి. వందల ఎకరాల్లో సాగు చేసిన పత్తి పంట పూత, కాయలు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చులు చేసి పత్తి విత్తనాలు నాటితే పిడికెడు పత్తి చేతికి రాక పెట్టిన ఖర్చులు మిగిలి రైతులు అప్పల ఊబిలోకి కూరుకుపోతున్నారు. ఈ అప్పులు ఎలా తీర్చాలో తెలియడం లేదని, ప్రభుత్వం ఆదుకోకపోతే ఆత్మహత్యలే శరణ్యమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రుద్రవరం మండలంలోని పలు గ్రామాల రైతులు పత్తి విత్తనాల యాజమాన్యం మాయమాటలు నమ్మి పత్తి పంటను సాగు చేశారు. మండలంలోని పెద్ద కంబలూరు, అప్పనపల్లి, గోనంపల్లి, రుద్రవరం, నరసాపురం, రెడ్డి పల్లె, ఆర్.నాగులవరం తిప్పారెడ్డిపల్లి, టి.లింగందిన్నె, తువ్వపల్లి తదితర గ్రామాల్లో రైతులు వెయ్యి ఎకరాలలో సీడ్ పత్తి సాగు చేశారు. పంట నెలలు గడుస్తున్నా కాయ, పిందె రాకపోవడంతో రైతులు పత్తి పంటలను ట్రాక్టర్లతో దున్నేస్తున్నారు. ఎకరాకు మునుగుత్తగా రూ. 35 వేలు చెల్లించారు. పంట సాగుకు ఎకరాకు రూ. 50 వేల నుండి 60 వేల వరకు ఖర్చు చేశారు. పత్తి విత్తనాలు నాటి దాదాపు మూడు నెలలు పూర్తి కావస్తుంది. పత్తి చెట్లు ఏపుగా పెరిగినా పూత, కాయ, పిందె రాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. నకిలీ విత్తనాలుగా తేలడంతో రైతులు అధికారులకు, పత్తి విత్తనాలు అమ్మిన వారి దృష్టికి విషయాన్ని తీసుకెళ్లారు. అయినా వారు పట్టించుకోకపోవడంతో రైతులు చివరకు పత్తి పంటను నేడు ట్రాక్టర్లతో దున్నేస్తున్న పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా జిల్లా వ్యవసాయ అధికారులు నకిలీ విత్తనాలు ఇచ్చిన కంపెనీ యజమానులపై కఠిన చర్యలు తీసుకుని, నష్టపరిహారం చెల్లించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

న్యాయం చేయాలి



నాలుగు ఎకరాల్లో పత్తి గింజలను నాటాను. పంటలో ఇంతవరకు కాయలు సరిగా రాకపోవడంతో ఇదే విషయాన్ని కంపెనీ వారికి చాలాసార్లు చెప్పాను. విత్తనాలు మొదట్లో ఇచ్చేటప్పుడు యాజమాన్యం చెప్పిన మాటలు వేరు, పంట రాలేదని యాజమాన్యానికి ప్రస్తుతం చెబితే పలికి పలకకుండా ఉన్నారు. రాజకీయ బలం కలిగిన పత్తి విత్తన కంపెనీల యాజమాన్యంపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి. కల్తీ విత్తనాలను నాటి నష్టపోయిన మాకు తగిన న్యాయం చేయాలి.

- రైతు ఉసేని,అప్పనపల్లి గ్రామం.

కంపెనీ వారు కన్నెత్తి చూడడం లేదు..



నేను మూడు ఎకరాల భూమిలో పత్తి విత్తనాలను నాటాను. విత్తనాలను నాటిన నుండి ఈ రోజు వరకు పంట కోసం దాదాపు లక్షన్నర రూపాయల వరకు అప్పులు చేశాను. కల్తీ విత్తనాలు కావడంతో చెట్టుకు ఒక్క పత్తి కాయ లేదు. పూత లేదు. పంట సరిగా రాలేదని కంపెనీ వారికి పలుమార్లు చెప్పగా పొలం దగ్గరకు ఈ రోజు వస్తున్నాం, రేపు వస్తాం అంటూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. పత్తి విత్తనాలు ఇచ్చేముందు మాయమాటలు చెప్పి నమ్మించి తీసుకునేలాగా ఒప్పించి ఇవాళ కన్నెత్తి అయినా చూడడం లేదు. ఏమి చేయాలో తెలియక ట్రాక్టర్‌తో పంటను దున్నేస్తున్నా. అధికారులు స్పందించి నకిలీ విత్తనాల కంపెనీ వారిపై చర్యలు తీసుకొని నష్టపోయిన మాకు న్యాయం చేయాలి. **- రైతు వెంకటేశ్వర్లు, అప్పనపల్లె గ్రామం.**

2,613 ఎకరాల్లో పంట నష్టం

- జిల్లాలో రూ.1 కోటీ 33 లక్షలు నష్టం - ప్రభుత్వానికి నివేదికలు సమర్పణ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జిల్లాలో సెప్టెంబర్, అక్టోబర్ మాసాల్లో అధిక వర్షాల వలన దెబ్బతిన్న పంటలను వ్యవసాయ శాఖ కమిషనర్ ఆదేశాలతో వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అంచనా వేశారు. 33 శాతం పైన దెబ్బతిన్న పంటలను పరిగణలోకి తీసుకున్నట్లు సమాచారం. ఆ మేరకు జిల్లాలోని 12 మండలాల్లో 78 గ్రామాల్లో 1662 మంది రైతులకు 2613 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లింది. ఇందుకు దాదాపు రూ.1 కోటీ 33 లక్షల 45 వేలు పంట నష్టం జరిగినట్లు అధికారిక సమాచారం. ఆళ్లగడ్డ, ఆత్మకూరు, బనగానపల్లి, చాగలమర్రి, డోన్, దొర్నిపాడు, జూపాడుబంగ్లా, కోవెలకుంట్ల, అవుకు, పాణ్యం, ప్యాపిలి, కొలిమిగుండ్ల మండలాల్లో పంటలు దెబ్బతిన్నాయి. పంటల వారిగా మొక్కజొన్న 614 ఎకరాల్లో, పత్తి 1090, 242, వరి 66, మినుము 367, సోయాబీన్ 131, కొర్ర 17, పచ్చ పెసర 2.5, సజ్జ 5, ఆముదం 1.25, పొద్దుతిరుగుడు 32, వేరుశనగ 3, పొగాకు 36 ఎకరాల్లో వర్షాలకు పంట దెబ్బతిన్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. పంట నష్టం నివేదికను ప్రభుత్వానికి పంపామని, నష్టపరిహారాన్ని త్వరలోనే రైతుల ఖాతాల్లో జమ కానున్నట్లు వ్యవసాయ శాఖ అధికార వర్గాలు వెల్లడించాయి. అలాగే ఆగస్టు నెలలో కూడా పడిన వర్షాల వల్ల 331 మంది రైతులు 605.55 ఎకరాలలో పంట నష్టపోగా అందుకు దాదాపు రూ.32.34 లక్షలు నష్టపోయినట్లు అధికారులు క్షేత్రస్థాయిలో అంచనా వేశారు.

సర్పంచులకు మరో షాక్

- టైడ్ నిధుల నుంచి క్లాప్ మిత్రలకు వేతనాలు - వ్యక్తమవుతున్న ఆగ్రహం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

క్లాప్ మిత్రలకు టైడ్ నిధుల నుంచి వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు వెలువడటంతో సర్పంచులు ఆందోళన చెందుతున్నారు. గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు గాను క్లాప్ మిత్రలకు నెలకు రూ.6 వేలు ఇవ్వాలని నిర్ణయించారు. ఆరు నెలలుగా వేతనాలు ఇవ్వలేదు. ఈ ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు వేతనాలు చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. కర్నూలు జిల్లాలో 484, నంద్యాల జిల్లాలో 489 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 4,023 మంది క్లాప్ మిత్రలు ఉన్నారు. స్వచ్ఛ భారత్ మిషన్ నుంచి వేతనాలు చెల్లించే పరిస్థితి లేకపోవడంతో పంచాయతీలకు మంజూరైన ఆర్థిక సంఘం నిధుల నుండి చెల్లించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఇటీవలే టైడ్ కింద రెండో విడతలో రూ.15 కోట్లకు పైగా నిధులు విడుదలయ్యాయి. అన్ టైడ్ కింద రూ.10 కోట్లకు పైగా నిధులు వచ్చాయి. ఈ క్రమంలో క్లాప్ మిత్రలకు టైడ్ నిధుల నుంచి 50 శాతం పారిశుధ్య నిధులను వేతనాల కింద ఇవ్వాలని ఆదేశాలు వచ్చాయి. తాగునీటి పనులకు సంబంధించి మిగతా 50 శాతం నిధులతోనే అన్ని కార్యకలాపాలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. నియోజకవర్గ స్థాయి ప్రజాప్రతినిధులు, జిల్లా స్థాయి అధికారుల ఆదేశాలతో ఫాగింగ్, బ్లీచింగ్ చల్లడం, మరమ్మతులకు కొన్ని నిధులను సర్పంచులు వాడారు. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చిన నిధుల్లో కోత పెడితే భవిష్యత్తు అవసరాల మాటేమిటని వారు ప్రశ్నిస్తున్నారు.

నాడు-నేడు పనులు పూర్తి చేయండి

- వీడియో కాన్ఫరెన్స్‌లో పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

రెండో దశ మనబడి నాడు-నేడు కింద చేపట్టిన నిర్మాణపు పనులు నిర్దేశిత గడువులోపు పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పాఠశాల విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్ అన్ని జిల్లాల కలెక్టర్లను సూచించారు. గురువారం విజయవాడలోని సమగ్ర శిక్షా రాష్ట్ర కార్యాలయం నుంచి జిల్లా కలెక్టర్లు, జిల్లా విద్యాశాఖ అధికారులు, ఇంజనీరింగ్ శాఖల అధికారులతో రెండో దశ నాడు-నేడు పనుల పురోగతి, జగనన్న విద్యా కానుక కిట్ల పంపిణీ తదితర అంశాలపై ఆయన వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నంద్యాల కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ మనజీర్ జిలానీ సామూన్, డిఇఒ అనురాధ, సెక్టోరల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 959 పాఠశాలలు, 20 ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో జరుగుతున్న నాడు-నేడు పనులకు ఇసుక, సిమెంటు కొరత లేదన్నారు. పనులు వేగంగా జరిపి రోజువారి నివేదికలు అందజేయాలని ఎంఇఒలు, సమగ్ర శిక్ష ఇంజనీర్లకు ఆదేశాలు జారీ చేశామని వివరించారు. పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో చేపట్టిన పనులకు సంబంధించిన బిల్లులు ఎప్పటికప్పుడు ఎక్స్పెండిచర్ బుక్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్,విద్యాశాఖ అధికారులు

నంద్యాల డిఎస్‌పిగా సి.మహేశ్వర్ రెడ్డి బాధ్యతలు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్



నంద్యాల టౌన్ ఇంచార్జ్ డిఎస్‌పిగా పని చేస్తున్న సి.మహేశ్వర్ రెడ్డి గురువారం రెగ్యులర్ డిఎస్‌పిగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా డిఎస్‌పి జిల్లా పోలీస్ కార్యాలయానికి వెళ్లి జిల్లా ఎస్‌పి కె.రఘు వీర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.

దిశా పోలీస్ స్టేషన్ డిఎస్‌పిగా పి.వెంకట మారుతీ రావు బాధ్యతలు స్వీకరణ

దిశా పోలీస్ స్టేషన్ డిఎస్‌పిగా పి.వెంకట మారుతీరావు బాధ్యతలు స్వీకరించారు. ఏపి ట్రాన్స్కో విజిలెన్స్‌లో విధులు నిర్వహిస్తున్న ఆయనను దిశ పోలీస్ స్టేషన్‌కు డిఎస్పీగా బదిలీ చేశారు. జిల్లా ఎస్పీనిఆయన మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు.



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న దస్తగిరి

నేడు 'శాంతి, అభివృద్ధి'పై వ్యాస రచన పోటీలు

నంద్యాల కలెక్టరేట్ : బాలల దినోత్సవం, సైన్స్ దినోత్సవం సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నేడు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు రెడ్ క్రాస్ చైర్మన్ పర్ల దస్తగిరి తెలిపారు. గురువారం స్థానిక సెవెన్ హిల్స్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నేడు నంద్యాల ఆర్టీసీ బస్టాండ్ దగ్గర గల ప్రభుత్వ బాలికల హైస్కూల్‌లో ఇంగ్లీష్, తెలుగు, ఉర్దూ భాషలలో వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కావున జిల్లాలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల నుండి 8 నుంచి 10వ తరగతి విద్యార్థులు నలుగురు లేదా పదిమందిని పోటీలకు పంపాలని, ఇందులో ప్రతిభ చూపిన వారికి జిల్లా కలెక్టర్, డిఇఒల చేతుల మీదుగా ప్రశంస పత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. వ్యాసరచన పోటీలకు హాజరయ్యే విద్యార్థులు ప్యాడ్, పెన్నులు తెచ్చుకోవాలని, 15 నిమిషాలు ముందుగా రావాలని సూచించారు. విద్యార్థులతో పాటుగా ఒక ఉపాధ్యాయుడిని తోడుగా పంపాలని, మరిన్ని వివరాలకు 9618900909 నెంబర్‌కు సంప్రదించాలని కోరారు.

మైనార్టీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులుగా సలాం

బనగానపల్లె : మైనార్టీ సెల్ బనగానపల్లె నియోజకవర్గ అధ్యక్షులుగా కేపే సలాంను ఎన్నుకున్నారు. గురువారం టిడిపి కార్యాలయంలో మైనార్టీ సెల్ నియోజకవర్గ కమిటీని ప్రకటించారు. అధ్యక్షులుగా కేపే సలాం, ఉపాధ్యక్షులుగా బాయకాటి ఉసేని, పసుపల మహమ్మద్, జమాల్, ప్రధాన కార్యదర్శిగా ఓ హుస్సేన్ భాష, అధికార ప్రతినిధులుగా హుస్సేన్ వలి, కే కుళ్ళాయి భాష, కార్యనిర్వహక కార్యదర్శులుగా నబి రసూల్, ఎం.హాజీ భాష, పకుర్ భాష, బి.హాజీ భాష, రసూల్, కార్యదర్శులుగా ఖైరత్ వలి, గాజుల అన్వర్, షేక్ మహబూబ్ బాషా, ఎం యూసుఫ్ బేగ్, షేక్ అన్వర్, కోఆర్డినేటర్‌గా ఖాజా హుస్సేన్‌లను నియమించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కేపే సలాం మాట్లాడుతూ తమపై నమ్మకంతో అధ్యక్షులుగా నియమించి నందుకు జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకు, రాష్ట్ర అధ్యక్షులు అచ్చం నాయుడుకు, జిల్లా అధ్యక్షులు గౌరు వెంకటరెడ్డికి, మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.



మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎన్నికైన సలాంను అభినందిస్తున్న మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడి

రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు

- బలవర్ధక ఆహారంతోనే పిల్లల్లో ఆరోగ్యం : డిఎంహెచ్ఒ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

బలవర్ధకమైన ఆహారం తీసుకుంటేనే పిల్లలు ఆరోగ్యంగా ఉంటారని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఆర్ వెంకటరమణ అన్నారు. రక్తహీనతను తగ్గేందుకు క్షేత్రస్థాయిలో ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. గురువారం నంద్యాలలోని మున్సిపల్ టౌన్ హాల్లో స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో పిల్లలలో రక్తహీనత తగ్గించడం, వయసుకు తగ్గ ఎత్తు, బరువు, పౌష్టిక ఆహారం వంటి అంశాలపై ఆశా, అంగన్వాడీ టీచర్, ఎంఎల్పిహెచ్, మహిళా పోలీసులుకు ట్రైనింగ్ ఆన్ మిషన్ పేరుతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిఎంహెచ్ఒ డాక్టర్ వెంకటరమణ, జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిణి లీలావతి హాజరయ్యారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఒ మాట్లాడుతూ ఆశలు, అంగన్వాడి కార్యకర్తలు పిల్లలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తుండాలని సూచించారు. రక్తహీనతతో చిన్నపిల్లలలో ఎదుగుదల, వయసుకు తగ్గ బరువు ఉండటం లేదని జిల్లా కలెక్టర్ సూచించిన మేరకు జిల్లాలో రీచ్ కార్యక్రమాన్ని రూపొందించారని తెలిపారు. స్త్రీ శిశు సంక్షేమ శాఖ, జిల్లా వైద్య శాఖలు సంయుక్తంగా అంగన్వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు, వైఎస్ఆర్ ఆరోగ్య క్లినిక్‌లో పని చేస్తున్న ఎంఎల్‌పిహెచ్‌లు, బాలింతలకు, గర్భవతులకు, చిన్న పిల్లలకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించడంతోపాటు, వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలన్నారు. జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారి మాట్లాడుతూ ఆశ వర్కర్లు, అంగన్వాడి టీచర్లు క్షేత్రస్థాయిలో తిరుగుతూ ప్రభుత్వం లబ్ధిదారులకు అందిస్తున్న అంశాలను వివరించాలన్నారు. కార్యక్రమంలో నంద్యాల అర్బన్, ఆళ్లగడ్డ సిడిపిఒలు చంద్రకళ, తేజేశ్వరి, బండి ఆత్మకూరు, వెలుగోడు, నంద్యాల రూరల్, గడివేముల మండలాల ఆశ వర్కర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ట్రైనింగ్ కార్యక్రమంలో మాట్లాడుతున్న డిఎంహెచ్ఒ

కల్లుగీత కార్మికుల సంక్షేమానికి సిఎం కృషి : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

రాష్ట్రంలో కల్లుగీత కార్మికుల సంక్షేమానికి సిఎం జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్యత ఇచ్చారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అబ్దుల్లాపురం గ్రామంలో కల్లుగీత కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు విజయ శేఖర్ గౌడ్ ఇంటి ఆవరణలో సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేసి, అనంతరం కేక్ కట్ చేశారు. కల్లుగీత కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు విజయ శేఖర్ గౌడ్ అలియాస్ కొండయ్య గౌడ్ మాట్లాడుతూ మంత్రి జోగి రమేష్‌కు కల్లుగీత కార్మికుల తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. కార్యక్రమంలో బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి, నాయకులు పేరం సత్య నారాయణరెడ్డి, మొలక రాజారెడ్డి, ఎస్‌వి వెంకటేశ్వర్ రెడ్డి, తహశీల్దార్ ధోని ఆల్‌ఫ్రెడ్, ఎంపీడీవో సుబ్బరాజు, కల్లుగీత కార్మికులు కుమార్ గౌడ్, శంకరయ్య గౌడ్, రాజశేఖర్ గౌడ్, బాబు గౌడ్, చిన్ని గౌడ్, సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్ రెడ్డి, ఓబయ్య తదితరులు పాల్గొన్నారు.



సిఎం చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కల్లుగీత కార్మికుల సంఘం ఉపాధ్యక్షులు విజయ శేఖర్ గౌడ్ తదితరులు

జిల్లా స్థాయి పోటీలకు విద్యార్థులు ఎంపిక

మహానంది : మహానందిలోని గిరిజన ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైనట్లు హెచ్‌ఎం బి.అంబమ్మ పేర్కొన్నారు. గురువారం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు సుమంత్, తులసి నాయక్, హరి, హరి ప్రసాద్‌లు ఈ నెల 14వ తేదీ ఉమ్మడి కర్నూలు జిల్లాలో జరిగే క్రీడా పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు . వ్యాయామ ఉపాధ్యాయుడు మహబూబ్ బాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని ఎస్‌ఎఫ్‌ఐ ధర్నా

నంద్యాల : నంద్యాల పట్టణంలోని పద్మావతి నగర్‌లో సంక్షేమ వసతి గృహంలో చదువుకుంటున్న విద్యార్థులకు మెస్ కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, అద్దె భవనంలో హాస్టల్ నిర్వహిస్తున్న వసతి గృహాలకు సొంత భవనాలు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఎస్‌ఎఫ్‌ఐ పట్టణ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ నాయకులు మధు కిరణ్ మాట్లాడుతూ వెంటనే పట్టణంలోని బిసి కాలేజ్ బాయ్స్ హాస్టల్‌కి సొంత భవనం ఏర్పాటు చేయాలన్నారు. విద్యార్థులకు సురక్షితమైన తాగునీరు అందించాలన్నారు. 2022 ధరలకు అనుగుణంగా మెస్ కాస్మెటిక్ చార్జీలు పెంచాలని, విద్యార్థులకు ఇనుప పెట్టె, బెడ్ షీట్ ఇవ్వాల్వని డిమాండ్ చేశారు.

12న రాష్ట్రస్థాయి జూనియర్ సెపక్‌తక్రా పోటీలు

ఆళ్లగడ్డ : సెపక్ తక్రా రాష్ట్ర, నంద్యాల జిల్లా సంఘం సంయుక్త ఆధ్వర్యంలో ఈ నెల 12, 13వ తేదీలలో ఆళ్లగడ్డలో 26వ రాష్ట్రస్థాయి జూనియర్ బాలబాలికల సెపక్ తక్రా పోటీలను నిర్వహిస్తున్నట్టు రాష్ట్ర సంఘం కార్యదర్శి జి. శ్రీనివాసులు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఈ పోటీలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి సుమారు 250 మంది క్రీడాకారులు, 20 మంది అధికారులు పాల్గొంటున్నట్టు తెలిపారు. బాల, బాలికలకు ప్రజ్ఞ విద్యాసంస్థలలో వసతిని కల్పిస్తున్నట్లు చెప్పారు. టోర్నీలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచే క్రీడాకారులను ఎపి జట్టుకు ఎంపిక చేస్తారన్నారు. జూనియర్ రాష్ట్ర జట్లు డిసెంబర్ 5 నుండి 9 వరకు పాట్నాలో జరిగే జాతీయస్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు.

రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు చెక్కులు పంపిణీ

కొలిమిగుండ్ల : కొలిమిగుండ్లలోని ఎర్రబోతుల కార్యాలయంలో మండలంలోని 12 రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు రూ. 25 లక్షలు చెక్కులను ఎమ్మెల్యే కాటసాని రెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రైతు ఉత్పత్తిదారుల సమాఖ్య అధ్యక్షులు నాగేశ్వరరెడ్డి, ఎపిఎం తిరుపాల్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువు రెడ్డి, నాయకులు సత్తిగారి రామిరెడ్డి, ఎఫ్‌పిఒ సిబంది, రైతులు పాల్గొన్నారు.

పంట కాలువల్లో పిచ్చిమొక్కల తొలగింపు

శిరివెళ్ల : మండలంలోని వణికిందిన్నె, గుంపురమాను దిన్నె గ్రామాల మధ్య ఊట కాలువ, పిల్ల కాలువల్లో పెరిగిన పిచ్చి మొక్కలు, ముళ్ల చెట్లను గుంపురమాన్ దిన్నె గ్రామ వైసిపి నాయకులు జెసిబితో తీయించివేశారు. రైతుల విన్నపం మేరకు వైసిపి నాయకులు హుస్సేన్ రెడ్డి, నరసింహారెడ్డిలు సమస్యను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల దృష్టికి తీసుకెళ్లారు. కాలువలో సుమారు ఐదు కిలోమీటర్ల దూరం వరకు ఉన్న ముల్ల కంపను, పిచ్చి మొక్కలను జెసిబితో తొలగించారు. నాలుగు గ్రామాల పంట పొలాలకు సాగునీరు ఎలాంటి ఆటంకం లేకుండా ప్రవహిస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం : బ్రహ్మానంద చారి

బనగానపల్లె : ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జెఎస్ఎస్ బ్రహ్మానంద ఆచారి పేర్కొన్నారు. గురువారం మండలంలోని హుసేనాపురం గ్రామంలో జెకెఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెఎస్ఎస్ బ్రహ్మానంద చారి ఆధ్వర్యంలో నెల్లూరుకు చెందిన పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కే. మురళీమోహన్ రాజు సహకారంతో ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు.



మాట్లాడుతున్న రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు

అమరవీరుల త్యాగఫలం మరువలేనిది

- రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు

రుద్రవరం : అటవీ అమరవీరుల త్యాగఫలం మరువలేనిదని రుద్రవరం రేంజ్ అధికారి శ్రీపతి నాయుడు తెలిపారు. గురువారం స్థానిక అటవీ కార్యాలయంలో ఎపి రాష్ట్ర అటవీ అమరవీరుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రేంజ్ అధికారి మాట్లాడుతూ అటవీ సంరక్షణ విధి నిర్వహణలో ఎంతోమంది అధికారులు అమరులయ్యారన్నారు. అటవీ అమరవీరులను స్మరించుకుంటూ శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో అహోబిలం డిప్యూటీ రేంజ్ అధికారి ముర్తుజావలి, రుద్రవరం సెక్షన్ అధికారి నాగరాజు, డి.వనిపెంట సెక్షన్ అధికారి కిషోర్, నూతన నార్త్ సెక్షన్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఆలమూరు సెక్షన్ అధికారి మక్తర్ భాష, పలువురు ఫారెస్ట్ సిబ్బంది, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అధ్వానం : సిపిఎం

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు అధ్వానంగా ఉన్నాయని, ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారని సిపిఎం మండల కార్యదర్శి డి.సద్దాం హుస్సేన్ పేర్కొన్నారు. గురువారం ఎన్జీవో కాలనీలోని సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో గత మూడు సంవత్సరాలుగా రోడ్లు అధ్వానంగా తయారయ్యాయని, జగనన్న కాలనీలలోనూ మౌలిక సదుపాయాలు కల్పించడం లేదని విమర్శించారు. గత టిడిపి ప్రభుత్వంలో వేసిన రోడ్డులే తప్ప ఈ ప్రభుత్వంలో వేసింది ఏమీ లేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే శిల్పా రోడ్లు వేయించడంలో వైఫల్యం చెందారని, మండల అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చదంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నుండి నిధులు తీసుకురావాలని కోరారు. సమావేశంలో నాయకులు బంగారు, రత్నమయ్య పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సద్దాం హుస్సేన్



మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు అబ్దుల్ లతీఫ్

బదిలీల జిఒ విడుదల చేయాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి - ప్యాపిలి

ఉపాధ్యాయుల బదిలీల జిఒను తక్షణమే విడుదల చేయాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు లతీఫ్ పేర్కొన్నారు. గురువారం నాడు స్థానిక యుటిఎఫ్ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఆగస్టు నెల నుండి ఉపాధ్యాయుల బదిలీలు నేడు, రేపు అంటూ ప్రభుత్వం తప్పుడు ప్రకటనలు ఇస్తూ ఉపాధ్యాయులను అయోమయానికి గురిచేస్తోందన్నారు. అక్రమ బదిలీలు రద్దు చేసి తక్షణమే కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టేందుకు జిఒ విడుదల చేయాలని ఉపాధ్యాయులు కోరారు. ఈకార్యక్రమంలో మండల గౌరవ ధ్యక్షులు లక్ష్మీ నారాయణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీధర్ రాజు, నెల్లూరప్ప,రమేష్ నాయుడు,శంకర్ కుమార్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న ఎంఈఓ, పాఠశాల ఉపాధ్యాయులు

ఉపాధ్యాయురాలికి సన్మానం

ప్రజాశక్తి - పగిడ్యాల

బదిలీపై వెళ్తున్న హిందీ ఉపాధ్యాయురాలు సునందాను ఎంఈఓ సుభాన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రావు గురువారం సన్మానించారు. పగిడ్యాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న హిందీ ఉపాధ్యాయురాలు సునంద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు బదిలీ అయ్యారు. బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు పాఠశాల ఉపాధ్యాయ బృందం సిబ్బంది ఘనంగా సన్మానించారు.

టిడిపి పట్టణ ఉపాధ్యక్షుడిగా ముల్లా షాబుల్ మొహిద్దిన్

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణ టిడిపి ఉపాధ్యక్షులుగా ముల్లా షాబుల్ మొహిద్దిన్ నియామకం అయ్యారని టిడిపి రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపాధ్యక్షులు ఎంఎస్అన్సర్ బాష తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భూమా అఖిల ప్రియ ఆదేశాల మేరకు షాబుల్ పార్టీకి చేసిన సేవలను గుర్తించి పట్టణ ఉపాధ్యక్షుడిగా నియమించామన్నారు. ఈయన నియామకంతో పట్టణంలో పార్టీ మరింత బలోపేతం అవుతుందన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు ముల్లా అజిమ్, గఫార్, బషీర్ ,ఆకుల ఇర్షాద్, ప్రకాష్ ఎస్పీ మా బాష, కాజా జహీర్ అలీ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న టిడిపి నాయకులు

కార్మికుల హక్కుల కోసం ఐక్యం కావాలి : వ్యకాస

ప్రజాశక్తి - నందికొట్కూరు

వ్యవసాయ కూలీలు సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో కమిటీలు ఏర్పాటు చేసుకొని, కుల, మతాలకు అతీతంగా ఐక్యం కావాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగేశ్వరావు పేర్కొన్నారు. గురువారం వ్యవసాయ కార్మిక సంఘం మండల మూడో మహాసభలు సంపంగి వెంకటేశ్వర్లు అధ్యక్షతన నిర్వహించి, నందికొట్కూరు జై కిసాన్ పార్కులో సంఘం జెండాను సీనియర్ నాయకులు ఎస్ రామసుబ్బయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎం నాగేశ్వరావు మాట్లాడుతూ పెరిగిన ధరల కనుగుణంగా వ్యవసాయ కార్మికులకు రోజువారి వేతనం రూ.600 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీ చట్టం ద్వారా కుటుంబానికి రెండు వందల రోజులు పని కల్పించి, పనుల దగ్గర సౌకర్యాలు కల్పించి, ఉపాధి కూలీలకు పనిముట్లు ఇవ్వాలని అన్నారు. వ్యవసాయ కార్మికులకు ఐదు సెంట్ల ఇళ్ల స్థలం ఇచ్చి, పక్క గృహాలు నిర్మించి ఇవ్వాలని ఆయన కోరారు. అనంతరం రైతు సంఘం జిల్లా నాయకులు పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ కార్మికులకు పోరాటాలకు రైతు సంఘం మద్దతు ఉంటుందని అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు ఈశ్వరమ్మ, మహిళా సంఘం నూర్జహాన్, సిఐటియు నాయకులు అంజనేయులు, మహా సభలను ఉద్దేశించి మాట్లాడారు. తదనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా సంపంగి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా పి కక్కిరి సాహెబ్, ఉపాధ్యక్షులు వేణుగోపాల్, లక్ష్మీదేవి, సహాయ కార్యదర్శులు వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, కమిటీ సభ్యులుగా యేసురత్నం, రాముడు, కృష్ణారెడ్డి, బాలస్వామి, సరోజ, రాజు, నాగరాజు, శేషన్న, తాహిర్, శ్రీనివాసులు, కాశిం, తదితరులు 18 మందితో నూతన కమిటీని ఎన్నుకున్నారు. **మిడుతూరు :** స్కీం వర్కర్స్‌కి సమాన పనికి సమాన వేతనం ఇచ్చి, కనీస వేతన చట్టంను సవరించాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ నాగరాజు, జిల్లా కమిటీ కార్యదర్శి కె భాస్కర్ రెడ్డి డిమాండ్ చేశారు. గురువారం మిడుతూరులో స్కూలు నందు సిఐటియు మండల మహాసభ లింగస్వామి అధ్యక్షతన నిర్వహించారు. వారు మాట్లాడుతూ పెరిగిన ధరలకు అనుగుణంగా వేతన కోసం పోరాటాలు చేయాలని అన్నారు. నాలుగు కార్మిక కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జి నాగమణి కార్యదర్శి నివేదిక ప్రవేశపెట్టడం జరిగింది. అనంతరం మండల నూతన కమిటీని 25 మందితో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు, లింగస్వామి, ఉపాధ్యక్షులు శ్రీను, శ్రీను, కార్యదర్శి జి నాగమణి సహాయ కార్యదర్శి వెంకట శివుడు, సులోచన, సుబ్బమ్మ, శకుంతలమ్మ, కోశాధికారి ప్రభాకరలతో నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఆశ వర్కర్స్, స్వచ్ఛభారత్, స్కావెంజర్స్ కార్మికులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నాగేశ్వరావు



మాట్లాడుతున్న నాయకులు



దర్శనం చేసుకున్న ప్రముఖులకు తీర్థ ప్రసాదాలను అందజేస్తున్న ఇఒ లవన్న

శ్రీశైలంలో ప్రముఖులు

ప్రజాశక్తి - శ్రీశైలం

కార్తీక మాసం సందర్భంగా శ్రీశైలం క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామి వారిని పలువురు ప్రముఖులు గురువారం దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. దర్శించుకున్న ప్రముఖులలో రాష్ట్ర చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ రేపుల శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. తెలంగాణ ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వీరు విడివిడిగా స్వామి అమ్మవాలను దర్శించుకునేందుకు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకొగా.. దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న, పండితులు, దేవాలయాల ప్రధాన అర్చకులు సాంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. దర్శన అనంతరం వారికి శేష వస్త్రాలను, ప్రసాదాలను జ్ఞాపికను అందజేశారు.

నిత్యాన్నధాన పథకానికి విరాళం

శ్రీశైలం క్షేత్రాన్ని సందర్శించిన యాత్రికులకు దేవస్థానం అందిస్తున్న నిత్య అన్నదాన పథకానికి అనంతపూర్‌కు చెందిన భీమ్ రెడ్డి, విజయ్ కాంత్ రెడ్డి కుటుంబ సమేతంగా కలిసి గురువారం లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు శేష వస్త్రాలను, ప్రసాదాలను సంబంధిత పత్రాలను అందజేశారు



సంక్షేమ పథకాల బుక్‌లెట్‌ను అందజేస్తున్న ఎమ్మెల్యే కాటసాని



సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే గంగుల



మహిళకు పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే ఆర్థర్



భారీ గజమాలతో స్వాగతం పలికిన కౌన్సిలర్ విజయ్ చౌదరి

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి

ప్రజాశక్తి - కొలిమిగుండ్ల

పార్టీలకు, కులమతాలకు అతీతంగా అర్హులైన వారందరికీ జగనన్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి అన్నారు. గురువారం మండలంలోని అబ్దుల్లాపురం, కొర్నపల్లే గ్రామాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఎమ్మెల్యే, జిల్లా పరిషత్ చైర్మన్‌లు ఇంటింటికీ వెళ్లి జగనన్న ప్రభుత్వంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ పథకాల బుక్‌లెట్‌లను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ అంబటి గురువిరెడ్డి, అబ్దుల్లాపురం సర్పంచి మోహన్ లక్ష్మి, ఎంపిటిసి రామకృష్ణారెడ్డి, నాయకులు ఎస్‌వి నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, శివారెడ్డి, శంకరయ్య, కొండయ్య గౌడ్, వెంకటరెడ్డి, కోర్నపల్లి పెద్దిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, కొండయ్య, ఓబయ్య, రామనాథరెడ్డి, సుదర్శన్ రెడ్డి, పేరం సత్యనారాయణరెడ్డి, తోళ్ళమడుగు సర్పంచ్ మొలక రాజారెడ్డి, తుమ్మలపెంట మల్లేశ్వర్ రెడ్డి, అంకిరెడ్డిపల్లె రామ్మోహన్ రెడ్డి, సుబ్బారెడ్డి, యాపర్ల వెంకటేశ్వర రెడ్డి, పులి ప్రకాష్ రెడ్డి, జగన్, అప్పల అమర్నాథ, కల్వటాల తిమ్మారెడ్డి, నందిపాడు సర్పంచ్ గురువిరెడ్డి, మీర్జాపురం సర్పంచ్ లాయర్ మహేశ్వర్ రెడ్డి, ఎంపీడీవో సుబ్బరాజు, తహశీల్దార్ ధోని ఆల్‌ఫ్రెడ్, వాలంటీర్లు పాల్గొన్నారు. **ఆళ్లగడ్డ :** ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందిస్తున్నామని ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రా రెడ్డి అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం పట్టణంలోని ఎనిమిదో వార్డు, మండలంలోని ఎస్. లింగందిన్నె గ్రామంలో నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ద్వారా అందిన సంక్షేమ ఫలాలను వివరించారు. ప్రజా సమస్యలు తెలుసుకుంటూ పరిష్కార మార్గాలకు భరోసా కల్పించారు. నంద్యాల విజయ డైరీ చైర్మన్ ఎస్ .వి జగన్మోహన్ రెడ్డి, ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నాయబ్ రసూల్, కౌన్సిలర్ గొట్లూరు సుధాకర్ రెడ్డి, లింగందిన్నె సర్పంచ్ ఇరిగెల విశ్వనాథరెడ్డి, ఎంపిడివో సుబ్బారెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్ బాబు, ఏఈ సురేంద్రనాథ్ రెడ్డి, ఇన్స్పెక్టర్ బాలస్వామి, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రమేష్ గౌడ్, మౌలాలి తదితరులు పాల్గొన్నారు. **కొత్తపల్లి :** గ్రామ సచివాలయ సిబ్బందిని, వాలంటీర్ల పనితీరులో మార్పు రాకపోతే చర్యలు తప్పవని నందికొట్కూరు ఎమ్మెల్యే తోగూరు ఆర్థర్ హెచ్చరించారు. గురువారం మండలంలోని కొక్కెరంచ నాగంపల్లి గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన గృహాల మంజూరు, మరిన్ని సమస్యలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న పల్లె ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలోనే పరిష్కరించేందుకు ప్రభుత్వం గ్రామ సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసిందన్నారు. అర్హులకు పథకాలను అందజేయడంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పని హెచ్చరించారు. కొత్తపల్లి మండంలో ఎక్కువ సమస్యలు తమ దృష్టికి వస్తున్నాయని అధికారులపై మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మేరీ, తహసిల్దార్ చంద్రశేఖర్ నాయక్, ఈవోఆర్‌డి శ్రీనివాస నాయుడు, ఏపీడి ఏసుదాసు, ఏపీఎం పుల్లయ్య, ఎంఈఓ శ్రీరాములు, ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవజయమ్మ, పశు వైద్యాధికారి అశోక్, మండల వ్యవసాయ అధికారి మహేష్, పంచాయతీరాజ్ ఏఈ రామచంద్రయ్య, సర్పంచులు విష్ణువర్ధన్ రెడ్డి, విజయ్ కుమార్, చంద్రశేఖర్ యాదవ్, మారెన్న, వైఎస్ఆర్సిపి నాయకులు రఫీ, మద్దిలేటి యాదవ్, సాయిరాం, లక్ష్మన్న, సుబ్బన్న, ప్రసాదు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే శిల్పాకు భారీ గజమాల

ఆత్మకూర్ : శ్రీశైల నియోజవర్గ శాసనసభ్యులు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గురువారం నాడు 50వ రోజుకు చేరుకొంది. ఈ సందర్భంగా ఆత్మకూరు పట్టణంలో 16వ వార్డు కౌన్సిలర్ విజయ్ చౌదరి భారీ గజమాలతో ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి స్వాగతం పలికారు. భారీ కేకును తయారు చేసి కట్ చేశారు. అనంతరం విజయ్ చౌదరి ఇంటి వద్ద నుండి ఎమ్మెల్యే ఇంటింటికి వెళ్లి సంక్షేమ పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా, వైస్ చైర్మన్ రాజగోపాల్, ఎంపీపీ నల్లకాల్వ తిరుపాలమ్మ, జడ్పిటిసి సభ్యుడు శివ శంకర్ రెడ్డి, కౌన్సిలర్లు మారుపోతుల విజయ్, సుల్తాన్, కో ఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్, పాణ్యం పార్వతి, బోయ పార్వతి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు విజయ కుమారి, నాగేశ్వరి, నాయకులు శిల్పా భువనేశ్వర్ రెడ్డి, రాజమోహన్ రెడ్డి, అంజాద్ అలీ, సింగల్ విండో అధ్యక్షుడు సురేష్, రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన

- ఎమ్మెల్సీగంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

ప్రజాశక్తి - రుద్రవరం

ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యాబోధన జరుగుతోందని ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి తెలిపారు. గురువారం రుద్రవరం లో ని కన్యకాపరమేశ్వరి ఉన్నత పాఠశాలలో రూ.99.20 లక్షల నాబార్డు నిధులతో నిర్మించిన అదనపు గదులను ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత పాఠశాలకు మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు, ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో వైసిపి సీనియర్ నాయకులు పుట్టాలమ్మ క్షేత్రం చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, గంధం రాఘవరెడ్డి, తహశీల్దార్ వెంకట శివ, ఎంపీడీవో మధుసూదన రెడ్డి, ఎంఈఓ వెంకట రామిరెడ్డి, ఎంపిపి బాల స్వామి, సర్పంచి బైరి విజయలక్ష్మి, పాఠశాల హెచ్ ్ఎం శ్రీనివాసరెడ్డి, చైర్మన్ బ్రహ్మయ్య, నాయకులు గంగిశెట్టి తిమ్మయ్య, టి లింగం దిన్నె హరి నారాయణ, దేవగుడి జాకీర్ హుస్సేన్, బైరి బ్రహ్మం, శంకర్, కొల్లం పుల్లయ్య, ఏరువ కృష్ణమూర్తి, నూకల కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



అదనపు గదులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీగంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి

ముగిసిన సీనియర్ ఖోఖో క్యాంపు

ప్రజాశక్తి - ఆత్మకూరు

ఆత్మకూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానం నందు నిర్వహిస్తున్న సీనియర్స్ ఖోఖో కోచింగ్ క్యాంపు గురువారం ముగింపు జరిగింది. ఈ సమావేశమునకు పాఠశాల ప్రధానోపాధ్యాయు లు డి. సక్రు నాయక్, సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయుడు, కర్నూలు జిల్లా ఖోఖో అసోసియేషన్ ఉపాధ్యక్షులు డి. సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడాకారులు మంచి ప్రతిభ చూపి మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. చెడు అలవాట్లకు లోను కాకుండా క్రమశిక్షణతో జీవించాలని అప్పుడే విజయం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా డి సుబ్బారెడ్డి తండ్రి జ్ఞాపకార్థము క్రీడాకారులకు క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు ప్రశాంత్ రాజు, రాములు నాయక్, వ్యాయామ ఉపాధ్యాయుడు సుదర్శన్, అల్తాఫ్ హుస్సేన్ బీయబాని, పాల్గొన్నారు.



క్రీడాకారులకు దుస్తులను పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం సక్రు నాయక్ పీఈటీలు

ఘనంగా టిప్పు సుల్తాన్ జయంతి

వెలుగోడు : పట్టణంలోని ఎంపీపీ ఉర్దూ మీడియం పాఠశాలలో 273 టిప్పు సుల్తాన్ జయంతిని అవాజ్ కమిటీ మహమ్మద్ రఫీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సర్పంచ్ జయపాల్ హాజరై మాట్లాడారు. మొట్టమొదటి స్వాతంత్ర సమరయోధుడని, క్షిపని పితామహుడిగా ప్రపంచ ఖ్యాతి పొందారని కొనియాడారు. సూర్యుడు అస్తమించని సామ్రాజ్యాన్ని మూడుసార్లు ఓడించిన ఘనత అయినదని అన్నారు. విద్యార్థులు ఇష్టంతో విద్యనుభ్యసించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అక్బర్, ఎంపీటీసీ బాబు పాల్గొన్నారు.

అహోబిలంలో షేర్తి ఉత్సవం

ఎగువ అహోబిలంలో పీఠాధిపతి ప్రత్యేక పూజలు

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన ఎగువ అహోబిలం లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో గురువారం షేర్తి ఉత్సవం 46వ పీఠాధిపతి శ్రీవన్ శ్రీ శఠగోప శ్రీ రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. పీఠాధిపతి అహోబిలం చేరుకోగానే ఆలయ ప్రధాన అర్చకులు కిడాంబి వేణుగోపాల ఆచార్యులు, అర్చక బృందం పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం ఆయన తన శిష్య బృందంతో ఎగువ ఆలయం చేరుకుని స్వయంభు నరసింహ స్వామితో పాటు మాలోల లక్ష్మి నరసింహ స్వామి పసిడి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పీఠాధిపతి భక్తులను అక్షింతలతో ఆశీర్వదించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.



భక్తులను ఆశీర్వదిస్తున్న పీఠాధిపతి

గ్రంథాలయ వారోత్సవాల పత్రిక ఆవిష్కరణ

బండి ఆత్మకూర్ : మండల కేంద్రంలోని గ్రంథాలయంలో మండల విద్యాధికారి కరిముల్లా గ్రంథాలయ అధికారి మధులు కలిసి గురువారం 55వ జాతీయ గ్రంథాల వారోత్సవాల పత్రికను విడుదల చేశారు. ఎంఇఒ కరిముల్లా మాట్లాడుతూ జాతీయ గ్రంథాలయవారోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. వారోత్సవాల్లో విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన, డ్రాయింగ్ లాంటి పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

మునగ రైతులకు అవగాహన

చాగలమర్రి: చాగలమర్రి పట్టణంలోని ఉపాధి హామీ పథకం కింద సాగు చేసిన మునగ రైతులకు ఉద్యాన శాఖ అధికారి నరేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మునగలో రైతులు ఎదుర్కొంటున్న కాండం తొలిచే పురుగు, ఆకులు, పూతను ఆశించే పురుగు, పండు ఈగ, వేరుకుళ్లు తదితర తెగుళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. అలాగే పంట సస్యరక్షణా చర్యలపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఉపాధిహామీ ప్లాంటేషన్ సూపర్వైజర్ రషీద్, ఏపీవో నిర్మల, ఉపాధి సిబ్బంది,రైతులు పాల్గొన్నారు.



నారా లోకేష్‌తో పోలూరు సోదరులు

నారా లోకేష్‌ను కలిసిన పోలూరు సోదరులు

ప్రజాశక్తి - బేతంచెర్ల

టిడిపి నాయకులు పోలూరు సోదరులు నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షుడు పోలూరు వెంకటేశ్వర్ రెడ్డి, పోలూరు రాఘవరెడ్డి, పోలూరు శ్రీనివాస్ రెడ్డి టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌ను గురువారం కలిశారు. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం సమిష్టిగా కృషి చేయాలని నారా లోకేష్ సూచించారని వారు తెలిపారు.

బిల్డింగ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలో ఆత్మకూరు నాయకులు

ప్రజాశక్తి - ఆత్మకూర్

గుడివాడలో జరుగుతున్న ఎపి బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ ఫెడరేషన్ 7వ రాష్ట్ర మహాసభలో ఆత్మకూరు ప్రాంతం నుంచి జిల్లా కార్యదర్శి బాల వెంకట్, పట్టణ కార్యదర్శి ఇస్మాయిల్, జిల్లా సహాయ కార్యదర్శి సురేంద్రలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాలీలో వీరు పాల్గొన్నారు.



ర్యాలీలో పాల్గొన్న నాయకులు

ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి : సిఐటియు



మాట్లాడుతున్న సిఐటియు నాయకులు రజాక్

ప్రజాశక్తి - ఆత్మకూర్

ఆశా వర్కర్స్‌ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా నాయకులు రణధీర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు రజాక్, రామ్ నాయక్‌లు అన్నారు. గురువారం పట్టణంలోని సుదర్శన వర్మ భవనంలో ఆశా కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా వర్కర్స్‌కి పని భారం తగ్గించాలని, సంబంధం లేని పనులు చేయించరాదన్నారు. ప్రభుత్వ సెలవులు మెడికల్ లీవులు వేతనంతో కూడిన మెటర్నటీ లీవ్ ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5 లక్షలు ఇవ్వాలి, కుటుంబంలో ఒకరికి ఆశ ఉద్యోగం జీతంలో సగం పింఛన్ ఇవ్వాలన్నారు. రూ 10 లక్షల గ్రూప్ ఇన్సూరెన్స్ అమలు చేయాలన్నారు. ఎన్‌హెచ్‌ఎం నిబంధనాల ప్రకారము 1000 – 1200 మంది జనాభాకు ఒక ఆశాను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు భారతి, శోభారాణి, విజయ గౌరీ, వెంకటరమణమ్మ, లక్ష్మీదేవి, శారద, ప్రవీణ, వరలక్ష్మి, అపర్ణ, పర్వీన్, తదితరులు పాల్గొన్నారు.

మహాసభను విజయవంతం చేద్దాం : కెవిపిఎస్

ప్రజాశక్తి - నందికొట్కూరు

నంద్యాల జిల్లా 14వ మహాసభను జయప్రదం చేయాలని కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ నాయకురాలు కే రంగమ్మ, జిల్లా నాయకురాలు జి ఉషనమ్మ పేర్కొన్నారు. గురువారం నందికొట్కూరు పట్టణంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద వారు మాట్లాడుతూ అర్హులైన డప్పు కళాకారులకు పెన్షన్ ఇవ్వాలన్నారు. మంజూరు చేసిన వారికి డప్పు డ్రస్సు, గజ్జలు, ఇవ్వాలన్నారు. మండలంలో అధికారులు తక్షణమే స్పందించి అర్హత కలిగిన డప్పు కళాకారులకు పెన్షన్ మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. మండల నాయ కురాలు లక్ష్మీదేవి,మల్లేశ్వరమ్మ,రవణమ్మలో పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కెవిపిఎస్ నాయకురాలు

ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ విద్య : ఎమ్మెల్యే



జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

ప్రజాశక్తి - బనగానపల్లె

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలల్లో కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నట్లు ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రవ్వలకొండకు వెళ్లే దారిలో రూ. 2.30 కోట్లతో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల భవనాల నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కోట్లాది రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలుగా అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్ యార్డ్ చైర్మన్ గరుడ దీవెనమ్మ, పట్టణ సర్పంచి ఈసారి ఎల్లమ్మ, పంచాయతీరాజ్ డిఇ నాగ శ్రీనివాసులు, ఎంపిడిఒ శివరామయ్య, తహసిల్దార్ రామకృష్ణ, ఎంఇఒ స్వరూప, ఎంపిటిసి వెంకటసుబ్బయ్య, ఇల్లూరు కొత్తపేట సర్పంచి రమణ, వైసిపి నాయకులు డాక్టర్ మహ్మద్ హుస్సేన్, జిటి వెంకటరామిరెడ్డి, ఈసారి ఎల్లయ్య, కుమ్మరి సురేష్ కుమార్, నారాయణ, బాలు, సిఆర్‌పిలు సుధాకర్ రావు, ప్రసాద్, శివరామ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక మంత్రిని విమర్శించే స్థాయి సుబ్బారెడ్డికి లేదు : వైసిపి

ప్రజాశక్తి - బేతంచర్ల

నియోజకవర్గంలో వార్డు మెంబర్ కూడా గెలవలేని సుబ్బారెడ్డి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేందర్ నాథ్ రెడ్డిని విమర్శించే స్థాయి అతనికి లేదని బేతంచర్ల నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ 330 కోట్ల రూపాయలతో గోరుకల్లు రిజర్వాయర్ నుంచి మంచినీటి సౌకర్యం కల్పించే విధంగా పైప్లైన్ల పనులు జరుగుతుండడం సుబ్బారెడ్డికి కనిపించడం లేదా అని విమర్శించారు. వెల్దుర్తి నుంచి బేతంచెర్ల వరకు డబుల్ రోడ్డు,పనులు, సోమయాజుల పల్లె నుండి డోన్ వరకు జాతీయ రహదారి పనులు టిడిపి నాయకులకు కనపడడం లేదా అని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మూర్తుజావలి, కిరణ్ నిరంజన్, దస్తగిరి,కౌన్సిలర్ చింతల నాగిరెడ్డి. రామచంద్రుడు పాల్గొన్నారు.

పక్కా గృహాలు త్వరితగతిన పూర్తి చేసుకోవాలి : సర్పంచి

ఆత్మకూరు : జగనన్న కాలనీలో ఉన్న లబ్ధదారులు తమ పక్కా గృహాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలని కరివేన గ్రామ సర్పంచ్ మాణిక్యమ్మ అన్నారు. గురువారం సచివాలయంలో లబ్ధదారుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గృహాలు పూర్తిచేసుకునేందుకు అవసరమైన సహాయ సహకారాలను హౌసింగ్, సచివాలయ సిబ్బంది అందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మీనా కుమారి, సచివాలయ, హౌసింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు : ఎంపిడిఒ

బండి ఆత్మకూర్ : గ్రామ, వార్డు సచివాలయాల లో పనిచేస్తున్నఉద్యోగులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ఎంపీడీవో వాసుదేవగుప్త హెచ్చరించారు. గురువారం పెద్ద దేవరాపురం సచివాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ బయోమెట్రిక్ హాజరు, రికార్డులు, సమయపాలన తదితర అంశాలపై సచివాలయ ఉద్యోగులకు తెలియజేశారు. మండలంలో సచివాలయాల్లో ఉద్యోగుల హాజరు శాతం అట్టడుగు స్థాయిలో ఉందన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

చాగలమర్రి : పట్టణంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయ ఆవరణంలో దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠ గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, కొండయ్య, కమిటీ సభ్యులు రణగాని శ్రీనివాసులు గౌడ్,దామోదర్,చక్రపాణిగౌడ్,పగిడాల బాబు తదితరులు పాల్గొన్నారు.